


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:292 సోమవారం 15-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# శంషాబాద్ లోని

# కన్హా శాంతివనానికి సీఎం చంద్రబాబు

## కన్హాశాంతివనం అధ్యక్షులు దాజీతో భేటీ కానున్న ముఖ్యమంత్రి

### - సాయంత్రం విజయవాడలో అమరజీవి ఆత్మార్పణ దినం కార్యక్రమానికి సీఎం హాజరు

**అమరావతి, డిసెంబరు 14 లక్ష్యం న్యూస్**

హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ మండలంలో ఉన్న కన్హా శాంతి వనాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు సందర్శించనున్నారు. రేపు ఉదయం జూబ్లిహిల్స్ లోని ఆయన నివాసం నుంచి బయల్దేరి వెళ్లనున్న సీఎం 11 గంటలకు కన్హా శాంతివనం చేరుకోనున్నారు. ఆశ్రమం అధ్యక్షులు కమలేష్ డి.పటేల్ దాజీ తో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. రెండు గంటల పాటు శాంతివనంలోని వెల్ నెస్ , మెడిటేషన్ సెంటర్ సహా, యోగా కేంద్రాలను ముఖ్యమంత్రి తిలకించనున్నారు. ట్రీ కన్జర్వేషన్ సెంటర్, రెయిన్ ఫారెస్ట్ కేంద్రం, మెడిటేషన్ సెంటర్, బయోచార్ కేంద్రం, పుల్లెల గోపీచంద్ స్టేడియంతో పాటు హార్టిఫుల్ నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ ను సీఎం సందర్శిస్తారు. అనంతరం శాంతివనం వ్యవస్థాపకులు దాజీ నివాసానికి వెళ్లనున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో మొత్తం 1400 ఎకరాల్లో కన్హా శాంతి వనాన్ని శ్రీరామచంద్ర మిషన్ అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్ ను ఈ ఆశ్రమం కలిగి ఉంది. 8 లక్షలకు పైగా వివిధ జాతుల వృక్షాలతో బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ ఆశ్రమం పెద్దఎత్తున పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది. మానవ వనరుల్ని గ్లోబల్ లీడర్లుగా తయారు చేసేందుకు ఈ ఆశ్రమం అధ్యక్షులు దాజీ నేతృత్వంలో హార్ట్ ఫుల్ నెస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లీడర్షిప్ ఈ ఆశ్రమం నిర్వహిస్తోంది. కౌశలం పేరిట శిక్షణా కార్యక్రమాలను చేపడుతోంది. కన్హా శాంతివనంలోని యోగా, మెడిటేషన్, వెల్ నెస్ సెంటర్లతో పాటు సుస్థిర వ్యవసాయ క్షేత్రాన్ని ను కూడా ముఖ్యమంత్రి సందర్శించనున్నారు. అనంతరం ఆయన హెలికాప్టర్లో బయల్దేరి అమరావతికి తిరిగి రానున్నారు. మద్యాహ్నం సచివాలయంలో అధికారులతో వేర్వేరు సమీక్షల్లో పాల్గొనున్నారు. సాయంత్రం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణదినం కార్యక్రమానికి హాజరు కానున్నారు.



**మంగళగిరి లక్ష్యం న్యూస్:** ప్రముఖ జర్నలిస్టు ఐ.వెంకట్రావు రాసిన ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్ పుస్తకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. 'విలీనం -విభజన' పేరిట ఎన్.అనురాధ తెలుగులోకి అనువదించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల విలీనం, విభజన అంశాలతో పాటు రెండు రాష్ట్రాలను పాలించిన 22 మంది ముఖ్యమంత్రుల పాలనా కాలాన్ని కూడా ఈ పుస్తకంలో ప్రస్తావించారు. పరిశోధకులకు, భవిష్యత్ తరాలకు ఈ పుస్తకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. పుస్తకాన్ని తెలుగులోకి అనువదించిన అనురాధను ముఖ్యమంత్రి అభినందించారు.

## పిన్నెల్లి వంటి నరరూప రాక్షసులకు జగన్మోహన్ రెడ్డి మద్దతు ఇస్తున్నాడు - మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**- పిన్నెల్లి వంటి నరరూప రాక్షసులకు జగన్మోహన్ రెడ్డి మద్దతు ఇస్తున్నాడని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.**

**మంగళగిరి లక్ష్యం న్యూస్**

నరహంతకుడు జైలుకు పోయాడు, మాచర్ల ప్రజలు మళ్లీ దీపావళి సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజలు ఆనందంగా ఉంటుంటే, వైసీపీ రాజకీయ కక్షతో డ్రామాలు ఆడుతోంది. అధికార మదంతో చేసిన నేరాలు, ఘోరాలు శాపాలుగా వెంటాడుతున్నప్పుడు, అక్రమ కేసులని సానుభూతి కోసం టాపిక్ డైవర్షన్ రాజకీయాలు చేయటం వైసీపీకే చెల్లుతుంది. పిన్నెల్లి సోదరులు చేసిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలను ప్రజలు కళ్లారా చూశారు. తురకా కిషోర్ వంటి రాక్షసులను తయారు చేసి ప్రజల మీద వదిలేసి, వారి ఆర్తనాదాల మధ్య జగన్మోహన్ రెడ్డితో కలిసి సైకో ఆనందం పొందిన నీచులు పిన్నెల్లి సోదరులు. 'జై జగన్' అనలేదని తోట చంద్రయ్యను పీక కోసేశారు, జల్లయ్యని పొట్టన పెట్టుకున్నారు. బడుగు-బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసారు... వాళ్ళు మనుషులు కదా? నరహంతకులను వెనకేసుకునే జగన్మోహన్ రెడ్డికి కనీసం మానవత్వం లేదా? ఒక హంతకుడి పాపం పండి కోర్టు ఆదేశాలతో అరెస్టు అయితే అక్రమ నిర్బంధన అంటున్న వైసీపీకి కోర్టు అంటే లెక్క లేదు, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేదు.. జగన్మోహన్ రెడ్డి లాంటి సైకో నాయకులు రాష్ట్రంలో ఉండటం రాష్ట్రానికి ప్రమాదం.మాచర్ల నియోజకవర్గాన్ని రావణకాష్ఠంలా మార్చి, తాలిబాన్‌లా ప్రతిపక్షాలు, ప్రజలపై దారుణ దమనకాండకు తెగబడిన దౌర్జన్యకారులకు సంఘీభావమా? జగన్మోహన్ రెడ్డి అండతో వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని పేట్రేగిపోయారు. మాచర్లలో గత ఐదేళ్లు పిన్నెల్లి రాజ్యాంగం, చట్టమే అమలైంది. అక్రమ వ్యాపారాలు, భూదందాలు, గనుల అక్రమ తవ్వకాలతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారు. పోలింగ్ కేంద్రాల్లో చొరబడి ఈవీఎంలను ధ్వంసం చేశారు, సీఐపై హత్యాయత్నం చేసి బరితెగించారు. బడుగు-బలహీన వర్గాల గొంతు నొక్కి, రక్తం తాగిన ఈ ఇద్దరు నరరూప రాక్షసులు చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారు. చేసిన పాపాలు ఊరికే పోతాయా? మాచర్లలో మరోసారి దీపావళి వేడుకలు జరుగుతున్నాయి. ప్రజలు సంతోషంగా ఉంటే జగన్మోహన్ రెడ్డి తట్టుకుపోలేకపోతున్నాడు..

# ముంబైలో మెస్సీ ..

గంట వ్యవధిలో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ముంబైని తన మాయతో కట్టిపడేశాడు. తన 'గోట్ ఇండియా టూర్ 2025'లో భాగంగా ముంబైలోని చారిత్రక వాంఖడే స్టేడియానికి విచ్చేసిన మెస్సీ, ఇక్కడి అభిమానులకు మరచిపోలేని అనుభూతిని పంచాడు. ఈ సందర్భంగా క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్‌తో మెస్సీ సమావేశం కావడం ఈ పర్యటనకే హైలైట్‌గా నిలిచింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పలువురు భారత ఫుట్‌బాల్ క్రీడాకారులు, సినీ తారలు, ప్రముఖులతో మెస్సీ ముచ్చటించాడు. సాయంత్రం 5:30 గంటలకు స్టేడియంలోకి అడుగుపెట్టిన మెస్సీ, సరిగ్గా గంట తర్వాత తిరిగి వెళ్లేసరికి అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కోల్‌కతాలో కేవలం పదిహేను నిమిషాల పాటు కనిపించి తీవ్ర నిరాశకు గురిచేసిన అనుభవానికి ఇది పూర్తిగా భిన్నం. కోల్‌కతాలో అభిమానుల ఆగ్రహం, అల్లర్ల కారణంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. కోల్‌కతా, హైదరాబాద్‌ల తర్వాత ముంబైలో పర్యటించిన మెస్సీ, ఇక్కడే అభిమానులతో ఎక్కువ సమయం గడిపాడు.ఈ కార్యక్రమంలో భాగంగా మెస్సీ, సచిన్ టెండూల్కర్‌తో తన అనువాదకురాలి సహాయంతో ప్రత్యేకంగా మాట్లాడాడు. ఈ సందర్భంగా సచిన్ తన సంతకంతో కూడిన భారత జట్టు జెర్సీని మెస్సీకి బహూకరించాడు. తన జెర్సీ నంబర్ 10ని చూపిస్తూ, ఇద్దరి జెర్సీ నంబర్ ఒకటే కావడంపై ఆనందం వ్యక్తం చేశాడు. సాకర్ లో మెస్సీ జెర్సీ నెంబరు కూడా 10 కావడం విశేషం.అనంతరం సచిన్ మొదట మరాఠీలో, తర్వాత ఇంగ్లీష్‌లో ప్రసంగించాడు. వాంఖడేలో తన మరపురాని జ్ఞాపకాలలో మెస్సీతో సమావేశం కూడా ఒకటిగా నిలిచిపోతుందని అన్నాడు. ఆ సమయంలో స్టేడియంలోని అభిమానులు "మెస్సీ, సచిన్, సువారెజ్" అంటూ చేసిన నినాదాలు మార్మోగాయి. మెస్సీతో పాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.ఈ వేదికపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ 'ప్రాజెక్ట్ మహా-దేవ'ను అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని పాఠశాల స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారులకు అండగా నిలిచి, వారి కలలను




సాకారం చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ఈ ప్రాజెక్ట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. సీఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ వివరాలను మెస్సీకి వివరించి, భవిష్యత్తులో ఇక్కడి నుంచే మెస్సీ లాంటి దిగ్గజాలు పుట్టుకురావాలని ఆకాంక్షించారు. ప్రాథమికంగా 16 మంది క్రీడాకారులను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారు.నిజానికి షెడ్యూల్ కంటే అరగంట ఆలస్యంగా వాంఖడేకు చేరుకున్న మెస్సీ, చాలా ఉత్సాహంగా కనిపించాడు. స్టేడియంలోకి అడుగుపెట్టే సమయానికి ఇండియా ఎలెవన్, మిత్రా ఎలెవన్ మధ్య సెలబ్రిటీ ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతోంది. సునీల్ ఛెత్రి, రాహుల్ భేకే, మహిళా స్టార్ బాలా దేవి వంటి క్రీడాకారులు ఈ మ్యాచ్‌లో పాల్గొన్నారు. మెస్సీ ఇరు జట్ల ఆటగాళ్లతో కరచాలనం చేసి, ఫోటోలకు ఫోజులిచ్చాడు. అనంతరం స్టేడియం చుట్టూ తిరుగుతూ, తన జ్ఞాపికలుగా అభిమానుల వైపు ఫుట్‌బాల్స్‌ను తన్నాడు. 'మహా-దేవ' ప్రాజెక్ట్‌లోని చిన్నారులతో కలిసి కాసేపు ఫుట్‌బాల్ ఆడాడు.వేదికపైకి చేరుకున్న మెస్సీని సీఎం ఫడ్నవీస్, ఆయన భార్య స్వాగతించారు. అనంతరం బాలీవుడ్ తారలు టైగర్ ష్రాఫ్, అజయ్ దేవగణ్, డినో మోరియాలతో కలిసి ఫోటోలు దిగాడు. సచిన్‌తో సుదీర్ఘంగా ముచ్చటించిన తర్వాత, మెస్సీ తన పర్యటనలో భాగంగా ఇతర కార్యక్రమాలకు హాజరయ్యేందుకు స్టేడియం నుంచి బయలుదేరాడు. రేపు ఉదయం ఢిల్లీకి వెళ్లనున్నాడు

## కాల్పుల ఘటనను ఖండించిన ప్రధాని

**న్యూ ఢిల్లీ లక్ష్యం న్యూస్** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో గల ప్రఖ్యాత బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి జరిగింది. యూదుల పండుగ అయిన 'హనుక్కా' తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఆదివారం జరిగిన ఈ ఘటనలో ఒక ఉగ్రవాదితో సహా 12 మంది మృతి చెందగా, ఇద్దరు పోలీసులతో కలిపి 29 మంది గాయపడ్డారు. ఈ దాడిని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు.ఈ ఘటనను న్యూ సౌత్ వేల్స్ పోలీసులు ఉగ్రవాద చర్యగా ప్రకటించారు. దాడికి పాల్పడిన వారిలో ఒకరిని సిడ్నీకి చెందిన నవీద్ అక్రమ్‌గా గుర్తించినట్లు ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ) న్యూస్ తెలిపింది. ప్రస్తుతం ఇద్దరు అనుమానితులు పోలీసుల అదుపులో ఉన్నారు. ఆ ప్రాంతంలో ఇంకా పోలీస్ ఆపరేషన్ కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ఈ దాడిపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఆస్ట్రేలియాలోని బాండి బీచ్ వద్ద, యూదుల పండుగ అయిన హనుక్కా తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈరోజు జరిగిన ఘోర ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. భారత ప్రజల తరఫున, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విషాద సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు మేం అండగా ఉంటాం. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని భారతదేశం, అన్ని రూపాల్లోని ఉగ్రవాదంపై జరిగే పోరాటానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది" అని ట్వీట్ చేశారు.ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ దీనిని విధ్వంసకర ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఇది జాతి విద్వేషంతో యూదు సమాజంపై చేసిన దాడి అని, ప్రతి ఆస్ట్రేలియన్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. దేశంలో ఇలాంటి ద్వేషానికి, హింసకు తావులేదని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. కాల్పుల ఘటనను ఖండించిన ప్రధాని ఆస్ట్రేలియాలోని సిడ్నీలో గల ప్రఖ్యాత బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి జరిగింది. యూదుల పండుగ అయిన 'హనుక్కా' తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిపై దుండగులు కాల్పులకు

# నమ్మకాన్ని వమ్ము చేయను..



**న్యూ ఢిల్లీ లక్ష్యం న్యూస్**

బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నితిన్ నబిన్‌ను నియమిస్తూ బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఆదివారం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో పార్టీ ఈ మార్పు చేపట్టింది. కాగా, అత్యంత పిన్న వయస్కుడైన బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీనే కావడం విశేషం. ఆయన వయసు 45 సంవత్సరాలు.ఈ సందర్భంగా నితిన్ నబిన్ మాట్లాడుతూ, తనకు ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన ప్రధాని నరేంద్ర మోదీ, సీనియర్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ, ప్రధాని మోదీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. "దేశవ్యాప్తంగా పార్టీ విజయాల వెనుక కార్యకర్తల కఠోర శ్రమ ఉంది. నా లాంటి నాయకులతో పాటు ప్రధాని మోదీకి కూడా వారే అసలైన బలం" అని 45 ఏళ్ల నితిన్ వ్యాఖ్యానించారు.అనంతరం ఢిల్లీలో జరిగిన ఓ ర్యాలీలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. "గతంలో కూడా మనం చూశాం. ప్రధాని మోదీని ఎంతగా దూషిస్తే, ఆయన సునామీ అంతగా పెరుగుతారు. మరింత భారీ మెజారిటీతో ఆయన విజయం సాధిస్తారు" అని నితిన్ నబిన్ అన్నారు.పాట్నాలోని బంకీపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న నితిన్ నబిన్, రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. ఆయన తండ్రి నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా బీహార్ బీజేపీలో సీనియర్ నేతగా గుర్తింపు పొందారు. విద్యార్థి రాజకీయాల నుంచి రాష్ట్ర మంత్రి పదవి వరకు అంచెలంచెలుగా ఎదిగిన నితిన్, క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీలో మంచి పేరు సంపాదించుకు న్నారు. ఆయన నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు

## దక్షిణాఫ్రికాపై టీమిండియా

# ఘనవిజయం




ధర్మశాల వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. బౌలర్లు, బ్యాటర్లు సమష్టిగా రాణించడంతో 7 వికెట్ల తేడాతో సఫారీలపై ఘన విజయం సాధించింది. మొదట బౌలింగ్‌లో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేసి, ఆ తర్వాత స్వల్ప లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు సఫారీ బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ (46 బంతుల్లో 61) ఒక్కడే ఒంటరి పోరాటంతో అర్ధశతకం సాధించాడు. మిగతా బ్యాటర్ల నుంచి అతనికి సహకారం లభించకపోవడంతో దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌట్ అయింది.భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్ తలా రెండు వికెట్లు పడగొట్టి సఫారీల పతనాన్ని శాసించారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే చెరో వికెట్ తీశారు.అనంతరం 118 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్ అభిషేక్ శర్మ (18 బంతుల్లో 35) మెరుపు ఆరంభాన్నిచ్చాడు. శుభ్‌మన్ గిల్ (28) రాణించాడు. చివర్లో తిలక్ వర్మ (25 నాటౌట్), శివమ్ దూబే (10 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేయడంతో భారత్ 15.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 12 పరుగులు చేసి అవుటయ్యాడు.

## 'ఆరోగ్యాంధ్రదేశ్' ను 'అప్పులాంధ్రప్రదేశ్' చేశారు

**విశాఖపట్నం:లక్ష్యం న్యూస్** ఆరోగ్యంగా ఉన్న ఆంధ్రరాష్ట్రం ఈ 18 నెలల కాలంలో అప్పులాంధ్రప్రదేశ్ గా మిగిలిపోతోందని, రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 18 నెలల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏకంగా రూ.2,66,175 కోట్ల అప్పు చేసిందని మండలి విపక్షనేత ఆక్షేపించారు. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో చేసిన రుణంలో, దాదాపు 80 శాతం కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలోనే చేసిందని ఆయన గుర్తు చేశారు. అయితే అప్పుడు రెండేళ్లు కోవిడ్ సంక్షోభం ఉన్న



# మెడికల్ కాలేజీలకు పీపీపీ మేలంటూ తప్పుడు రాతలు



**శ్రీకాకుళం:లక్ష్యం న్యూస్** పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణమే మేలంటూ ఎల్లోమీడియా రాతలు రాయడం అన్యాయం, దుర్మార్గమని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ డాక్టర్ల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆక్షేపించారు. గతంలో విశాఖపట్నం తూర్పు తీరంలో ఉండటం వల్ల తీవ్రవాద దాడులకు టార్గెట్, విదేశీ దాడులకు సాఫ్ట్ టార్గెట్ అని రాశారని, విశాఖ భూకంపాల జోన్ లో ఉంది, హైరిస్క్ ఏరియా అని రాశారని, గ్లోబల్ వార్మింగ్ వల్ల సముద్ర మట్టాలు పెరిగిపోయి విశాఖ మునిగిపోతుంది, కాబట్టి రాజధానిగా చేయొద్దంటూ రాతలు రాశారని గుర్తు చేశారు. ఇప్పుడు విశాఖపట్నం అద్భుతం, ఇక్కడే సూర్యుడు ఉదయిస్తున్నాడు, బంగారం పండుతుంది, సిలికాన్ లభిస్తుంది, కాబట్టి ఇక్కడే పెట్టుబడులు పెట్టండి, చంద్రబాబు విజన్ వల్లే విశాఖ ఇలా మారిపోతుందని రాస్తున్నారని శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడిన డాక్టర్ సీదిరి అప్పలరాజు దుయ్యబట్టారు.ప్రెస్‌మీట్‌లో డాక్టర్ సీదిరి అప్పలరాజు ఇంకా ఏం మాట్లాడారంటే?:

ఆ సంఘం సిఫార్సులంటూ పిచ్చిరాతలు: పీపీపీ మోడల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే పేదలకు మేలు జరుగుతుందని చంద్రబాబు ఏడాదిగా చెబుతున్నారు. ప్రైవేటు గుత్తాధిపత్యం ఎక్కువైతే ఏం జరుగుతుందో ఇండిగో వ్యవహారంలో చూశాం. మన ఎంపీ కేంద్రమంత్రిగా ఉండి ఏం చేశారో చూశాం. ప్రభుత్వ ఆస్పత్రులు, కాలేజీలు లేకపోతే మన పరిస్థితి ఏంటో అంతా అలోచించాలి. వైద్య వ్యవస్థలు ప్రైవేటు చేతుల్లో ఉంటే కరోనా లాంటి విపత్తుల్లో ఏం జరిగి ఉండేదో ఆలోచించాలి. ఇప్పుడు పార్లమెంటరీ స్దాయీ సంఘం పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిందంటూ పిచ్చి రాతలు రాస్తున్నారు. నిజానికి కమిటీ ఏం చెప్పిందన్నది చూస్తే.. మెడికల్ కాలేజీల నిర్వహణకు ఎవరైనా ముందుకొస్తే రాయితీలు ఇవ్వాలని, అర్హులైన విద్యార్థులుంటే స్కాలర్ షిప్పులు ఇవ్వాలని, వైద్య విద్యలో సీట్లు పెంచడం తప్పనిసరి అని పార్లమెంటరీ స్దాయీ సంఘం చెప్పింది. వైద్య విద్య, సామాగ్రి ఖర్చు పెరిగిపోతున్న తరుణంలో పీపీపీ విధానంలో నిర్వహించే అంశం గురించి ఆలోచించాలని మాత్రమే సిఫార్సు చేసింది. అంతే తప్ప ఉన్నవాటిని పీపీపీ విధానంలో చేపట్టాలని ఎక్కడా చెప్పలేదు. అదే వాస్తవమైతే ఎయిమ్స్, జిప్ మర్, ఐఐటీ వంటి సంస్థలు కూడా పీపీపీ విధానంలో పెట్టుకోవాలి కదా?. ప్రైవేటువాళ్లు ముందుకొస్తే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు చేపట్టాలని మాత్రమే పార్లమెంటరీ స్థాయీ సంఘం చెప్తే ఉన్న కాలేజీల్ని ప్రైవేటు చేతుల్లో పెడుతున్నారు. ప్రైవేటు వ్యక్తులకు లాభాలు, పేదలపై భారమా ?: ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ ఆస్పత్రులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడం స్కాం, నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం, వెన్నుపోటే కాదు పేదల కలకల్ని తుంచేయడమే అవుతుంది. దీనికి తోడు ప్రైవేటు ఆస్పత్రుల్లో జీతాలు కూడా ప్రభుత్వమే రెండేళ్ల పాటు ఇస్తుందంటున్నారు. ఇలాంటి ఆఫర్లు ఎక్కడైనా విన్నామా ? భూములు, భవనాలు, ఆస్పత్రులు, మౌలిక సదుపాయాలు, జీతాలు ప్రభుత్వం ఇస్తుంటే లాభాలు ప్రైవేటుకు ఇచ్చి, భారం పేదలపై వేస్తారా? ఇదీ చంద్రబాబు చెప్తున్న పీపీపీ మోడల్.

మొన్నటివరకూ పీపీపీ మోడ్ లో ఏర్పాటు చేసినా ప్రభుత్వం నిర్వహణ చూస్తుందన్నారు. అంటే జీతాలు ప్రభుత్వం ఇచ్చి లాభాలు ప్రైవేటు వ్యక్తులకు వెళ్లడమా ?, ఇది కొత్త మౌలిక సదుపాయాల కల్పన కాదు, ఉన్న వాటినే ప్రైవేటు చేతుల్లో పెట్టడం. మెడికల్ కాలేజీలు కొత్త వారు ఏర్పాటు చేస్తామంటే వారికి రాయితీలతో అవకాశం ఇవ్వండి. అంతే తప్ప మనం డబ్బులు పెట్టి, భూసేకరణ చేసి, భవనాలు కట్టి ప్రైవేటుకు లాభాలు ఇస్తారా ? ఇది మంచి విధానం అంటూ ఆస్థాన కరపత్రికలతో పొగడ్తలా ? జగన్‌గారికి పేరు వస్తుందనే ఇదంతా..: మొన్నే రెండు వారాల క్రితం అమరావతి కోసం రూ.7500 కోట్లు అప్పు చేశారు. నిన్న దాన్ని క్యాబినెట్‌లో ఆమోదించారు. 2027లో రానున్న గోదావరి పుష్కరాలకు రూ.5 వేల కోట్లు కేటాయిస్తున్నారు. కలల రాజధానిలో కి.మీ రోడ్డు వేసేందుకు రూ.180 కోట్లకు టెండర్ ఇచ్చారు. అలా మూడు కి.మీ రోడ్డు కోసం రూ.540 కోట్లకు టెండర్ ఇచ్చారు. రెండు, మూడు కిలోమీటర్ల రోడ్డు ఖర్చుతో ఒక మెడికల్ కాలేజీ పూర్తయిపోతుంది. కానీ మెడికల్ కాలేజీలు పెట్టడానికి డబ్బులు లేవంటున్నారు.పీపీపీ పేరుతో మెడికల్ కాలేజీలు దోచి పెడుతున్నారు: అసలు మెడికల్ కాలేజీలకు కొత్తగా డబ్బు తీసుకు రావాల్సిన అవసరం లేదు. జగన్మోహన్ రెడ్డి హయాంలోనే నాబార్డ్ వంటి ఆర్ధిక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. నాబార్డ్ ను సంప్రదిస్తే మెడికల్ కాలేజీలకు నిధులు దొరుకుతాయి. కొత్తగా అప్పులు చేయాల్సిన అవసరమే లేదు. కేవలం జగన్మోహన్ రెడ్డి గారెకి పేరు వస్తుందనే దుగ్ధ తప్ప ఇందులో మరొకటి లేదు. అందుకే వాటిని ప్రైవేటు వ్యక్తులకు, బినామీలకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్క మెడికల్ కాలేజీలో ఉద్యోగుల నెల జీతాలకు రూ.5 కోట్ల నుంచి రూ.6 కోట్ల వరకు ఖర్చు అవుతుంది. అలా ఏడాదికి రూ.60 కోట్ల నుంచి రూ.70 కోట్ల వరకు అవుతుంది. 10 మెడికల్ కాలేజీలకు ఇలా ఇస్తే రూ.700 కోట్లు అవుతుంది. రెండేళ్లు ఇలా ఇస్తారా?. ఇది ఎంత వరకు సబబు?.

ఇంకా 10 మెడికల్ కాలేజీలకు సుమారు 257 ఎకరాలు సేకరించాం. ఒక్కో కాలేజీకి 50 ఎకరాల చొప్పున దోచి పెడుతున్నారు. కేంద్రం ఇచ్చిన పీజీ సీట్లు కూడా సెల్ఫ్ ఫైనాన్స్ సీట్ల కింద ప్రైవేటుకు ఇచ్చేశారు. ఎన్నారై సీటు ఫీజు రూ.29 లక్షలని జీవో కూడా ఇచ్చారు. మేనేజ్ మెంట్ కోటా సీటు రూ.9 లక్షలని ఇచ్చారు.
రికార్డుస్థాయిలో అప్పు: అసలు ఈ ప్రభుత్వం ఎటు పోతోంది? డబ్బుల్లేవంటూనే 18 నెలల్లోనే రూ.2.66 లక్షల కోట్లు అప్పు చేశారు. రాష్ట్రానికి భారీ అప్పులు తెచ్చుకుంటూ మరోవైపు జగన్ రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని చెప్పుకుంటున్నారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని అధఃపాతాళానికి తీసుకెళ్తున్నారు.కోటి సంతకాలు గవర్నర్‌గారికి సమర్పణ: 10 కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చర్యలపై ప్రజా ఉద్యమం చేపట్టిన వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగించింది. దానికి అన్ని చోట్ల, అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. ఆ కోటి సంతకాల పత్రాలు ఇప్పటికే జిల్లా కేంద్రాలకు చేరుకోగా, సోమవారం (డిసెంబరు 15వ తేదీ) అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నాం. అక్కణ్నుంచి అవి విజయవాడ చేరుకుంటాయి.
ఆ పత్రాలను ఈనెల 18న గవర్నర్‌గారికి సమర్పిస్తాం. ఆ మేరకు ఆరోజు సా.4 గం.కు, మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్, రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్‌నజీర్‌తో భేటీ కానున్నారని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వివరించారు

## పుణ్య దంపతులకు 23వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



**టెక్కలి డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**
భార్యాభర్తల అపురూప బంధానికి, ఆదర్శ దాంపత్యానికి నిలువెత్తు రూపం ఎ నాడు ఆ సీతారామచంద్రులు... నేడు ఈ రాజేశ్వరి మధుసూదన లు...! సాక్షాత్తు సీతారాముల్లాంటి పుణ్యదంపతులు శ్రీరంగం మధుసూదనరావు రాజేశ్వరి గార్లకి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు 23వ వివాహ శుభ దిన శుభాకాంక్షలు మీ శ్రేయోభిలాషులు మిత్రులు విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలు విశ్వ హిందూ పరిషత్ శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు శబరిమల అయ్యప్ప సేవా సమాజం జిల్లా కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ శ్రీ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్స్ శ్రీకాకుళం

# కాల్పుల ఘటనను ఖండించిన ప్రధాని

(మొదటిపేజీ తరువాయి )
ఆదివారం జరిగిన ఈ ఘటనలో ఒక ఉగ్రవాదితో సహా 12 మంది మృతి చెందగా, ఇద్దరు పోలీసులతో కలిపి 29 మంది గాయపడ్డారు. ఈ దాడిని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు.ఈ ఘటనను న్యూ సౌత్ వేల్స్ పోలీసులు ఉగ్రవాద చర్యగా ప్రకటించారు. దాడికి పాల్పడిన వారిలో ఒకరిని సిడ్నీకి చెందిన నవీద్ అక్రమ్‌గా గుర్తించినట్లు ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ) న్యూస్ తెలిపింది. ప్రస్తుతం ఇద్దరు అనుమానితులు పోలీసుల అదుపులో ఉన్నారు. ఆ ప్రాంతంలో ఇంకా పోలీస్ ఆపరేషన్ కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ఈ దాడిపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఆస్ట్రేలియాలోని బాండి బీచ్ వద్ద, యూదుల పండుగ అయిన హనుక్కా తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈరోజు జరిగిన ఘోర ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. భారత ప్రజల తరఫున, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విషాద సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు మేం అండగా ఉంటాం. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని భారతదేశం, అన్ని రూపాల్లోని ఉగ్రవాదంపై జరిగే పోరాటానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది" అని ట్వీట్ చేశారు.ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ దీనిని విధ్వంసకర ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఇది జాతి విద్వేషంతో యూదు సమాజంపై చేసిన దాడి అని, ప్రతి ఆస్ట్రేలియన్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. దేశంలో ఇలాంటి ద్వేషానికి, హింసకు తావులేదని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# 'ఆరోగ్యాంధ్రదేశ్' ను 'అప్పులాంధ్రప్రదేశ్' చేశారు

(మొదటిపేజీ తరువాయి )అన్నారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం అప్పు చేసినా, ఏ ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకాన్ని, కార్యక్రమాన్ని ఆపలేదని, దాదాపు రూ.2.70 లక్షల కోట్లు డీబీటీ రూపంలో వివిధ పథకాల్లో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిందని చెప్పారు. ఇప్పుడు ఇంతింతగా అప్పు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం, ఆ మొత్తం ఎక్కడ ఖర్చు చేస్తున్నారో చెప్పమంటే నోరు మెదపడం లేదని, విశాఖలో మీడియాతో మాట్లాడిన బొత్స సత్యనారాయణ దుయ్యబట్టారు.ప్రెస్‌మీట్‌లో మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఇంకా ఏం మాట్లాడారంటే..:

ఏదీ సంపద? అన్నీ అప్పులేగా?:
మాకు సంపద సృష్టించడం వచ్చు. మా దగ్గర మంత్రాలున్నాయి. మేం చెత్త నుంచి కూడా సంపద సృష్టిస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పారు. కానీ ఈ 18 నెలల కాలంలో ఎక్కడా ఆచరణలో అది కనిపించలేదు. గత ఎన్నికల్లో ఓ వ్యూహం ప్రకారం వైఎస్సార్సీపీ ప్రభుత్వం 14 లక్షల కోట్ల అప్పు చేసిందని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పురంధేశ్వరి ఇష్టానుసారం అంకెలు చెప్పి ఆరోపణలు చేశారు. రాష్ట్రం శ్రీలంక, బంగ్లాదేశ్ అయిపోతోందని దుష్ప్రచారం చేశారు. మరి ఇదే ప్రభుత్వం ఈ 18 నెలల్లో ఎందుకు రూ.2.66 లక్షల కోట్ల అప్పు చేసిందని ప్రశ్నిస్తున్నాం. సంపద సృష్టించడం అంటే, అప్పు చేయడమేనా?. అలాగే తెచ్చిన అప్పు ఎక్కడ ఖర్చు చేస్తున్నారు? దీనికి సమాధానం చెప్పారు. ఇంకా దారుణం.. భవిష్యత్తు మద్యం అమ్మకాలపైనా అప్పు చేస్తున్నారు.

గత ప్రభుత్వంలో అప్పు చేసినా..:
గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పు చేసినా.. అన్ని సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేశాం. ఎక్కడా అవినీతి, వివక్ష, దళారీ వ్యవస్థకు తావునివ్వకుండా, పూర్తి పారదర్శకంగా పథకాలు అమలు చేసి, లబ్ధిదారులకు నగదు బదిలీ చేయడం వల్ల, కోవిడ్ వంటి సంక్షోభ సమయంలో కూడా ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగింది. మార్కెట్‌లో నగదు చలామణి జరిగింది. తద్వారా ప్రభుత్వ ఆదాయం కూడా పెరిగింది. కానీ, ఇప్పుడు పరిస్థితి అంతా రివర్స్. ఒకవైపు అప్పులు మాత్రం రాష్ట్ర చరిత్రలో లేని విధంగా పెరుగుతున్నాయి. కానీ, అవి ఎక్కడా, ఏ రూపంలో ప్రజలకు చేరడం లేదు. అందుకే ప్రతి నెలా చూస్తుంటే రాష్ట్రానికి వస్తున్న ఆదాయం పడిపోతోంది. ప్రజల్లో కొనుగోలు శక్తి లేకే జీఎస్టీ వసూళ్లు తగ్గుతున్నాయి. ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణం.

18 నెలల్లో ఒక్క కొత్త పెన్షన్ ఇచ్చారా?:
అంత అప్పు చేసిన మీరు ఈ 18 నెలల్లో ఏ ఒక్కరికైనా కొత్త పెన్షన్ ఇచ్చారా? రూ.1000 పెన్షన్ పెంచి, దాదాపు 5 లక్షల పెన్షన్లు కట్ చేశారు. కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదు. ఇది నిజం కాదు అని చెప్పే ధైర్యం ఉందా?. ఎన్నికల హామీలేవీ అమలు చేయకపోయినా, సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. విజయోత్సవ సభలూ నిర్వహించారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఇస్తున్నారా? ఏదీ అమలు చేయకపోయినా.. అంత నిస్సిగ్గుగా ఎలా ప్రచారం చేసుకుంటున్నారు?.
క్షేత్రస్దాయిలో ఏ ఆఫీసుకు పోయినా అవినీతి లేకుండా ఏదీ జరగట్లేదు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పూర్తిగా భ్రష్టు పట్టించారు.

18న గవర్నర్ వద్దకు కోటి సంతకాలతో జగన్:
కొత్త మెడికల్ కాలేజీల్ని ప్రైవేటుపరం చేయడంపై ప్రజాభిప్రాయ సేకరణతో కోటికి పైగా సంతకాలు సేకరించాం. రేపు 15న జిల్లాల నుంచి విజయవాడకు ఈ సంతకాలు పంపిస్తున్నాం. 18న సా. 4 గం.కు జగన్‌గారు వాటిని గవర్నర్‌గారికి అందజేయబోతున్నారు. మేం సేకరించిన సంతకాలు ఎందుకు పెట్టాలని జనం ఎందుకు అడగలేదో ప్రభుత్వం తెలుసుకోవాలి.
మీడియా ప్రశ్నలకు బదులిస్తూ..

# రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చుతున్న చంద్రబాబు

**కాకినాడ:లక్ష్యం న్యూస్** 18 నెలల్లో రూ. 2.66 లక్షల కోట్లు అప్పు చేయడం ద్వారా సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చుతున్నారని మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో 80 శాతమని తేల్చి చెప్పిన ఆయన... సంపద సృష్టి అంటే ఇదేనా? అని నిలదీశారు. చంద్రబాబు సంపద సృష్టికర్త కాదని రుణ సృష్టికర్త అని తేల్చి చెప్పారు. కాకినాడలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, నాడు వైయస్.జగన్ పాలనలో అప్పులపై అడ్డగోలు ఆరోపణలు చేస్తూ.. రాష్ట్రం శ్రీలంక అవుతుందంటూ గోబెల్స్ ప్రచారం చేశారని.. నేడు చంద్రబాబు పాలనలో సగటున రోజుకూ రూ.500 కోట్లు అప్పు చేస్తుంటే.. రాష్ట్రం దివాళా తీయడం లేదా అని నిలదీశారు. చంద్రబాబు చేసిన అప్పుతో రాష్ట్రం స్వర్గం అవుతుందా? అని ప్రశ్నించారు. ఎక్సైజ్ బాండ్లతో బాంబే స్టాక్ ఎక్సేంజ్ ద్వారా రూ.5490 కోట్లు అప్పు చేసిన ప్రభుత్వం... భవిష్యత్తు ఎక్సైజ్ ఆదాయాన్ని తాకట్టు పెట్టడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. నాడు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఏపీబీసీఎల్ ద్వారా అప్పు చేస్తే... గగ్గోలు పెట్టిన టీడీపీ నేతలు, కోర్టు కేసులు, కేంద్రానికి ఫిర్యాదులు చేశారని.. నాడు తప్పైంది, మీ హయాంలో ఎలా ఒప్పైందని ప్రశ్నించారు. రోడ్ల మీద గోతులు పూడ్చలేని అసమర్థ ప్రభుత్వం.. గ్రోత్ ఇంజన్లు, కారిడార్లు అంటూ అడ్డగోలు ప్రచారం చేస్తున్న కూటమి ప్రభుత్వ ప్రచార గాథలను ప్రజలు విశ్వసించే రోజులు పోయాయని తేల్చి చెప్పారు. ఇంకా ఏమన్నారంటే... వైయస్.జగన్ సీఎంగా ఉన్నప్పుడు ప్రభుత్వం అప్పులు చేస్తే.. ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబిలోకి కూరుకుపోతుంది, భవిష్యత్తు నాశనం అయిపోతుందని గగ్గోలు పెడుతూ, గోబెల్స్ తరహాలో ప్రచారం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ... ఎకనమిస్టులు పేరుతో ఎవరెవరినో తీసుకొచ్చి తన అనుకూల మీడియా ద్వారా విపరీతమై దుష్ప్రచారం చేయించారు. వైయస్.జగన్ ప్రభుత్వం లక్షలాది కోట్లు అప్పుచేసినట్లు, రాష్ట్రాన్ని ముంచేసినట్లు ప్రచారం చేశారు. రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారంటూ పెద్ద పెద్ద ప్రకటలిచ్చేవారు.

చంద్రబాబు అప్పులు రాష్ట్రానికి వరమా?
ఇవాళ చంద్రబాబు అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయ్యేసరికి ఇప్పటివరకూ రూ.2,66,175 కోట్లు అప్పు చేశారు. సగటున ప్రతి రోజూ రూ.500 కోట్లు అప్పు చేశారు. ఇది ఆయన సీనియారిటీ, పరిపాలన దక్షత, గొప్పదనం. గతంలో వైయస్.జగన్ ప్రభుత్వంలో అప్పులు చేస్తే.. అప్పుడు శాపం, ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న అప్పులు రాష్ట్రానికి వరం. వాళ్ల మీడియా ద్వారా బాకాలూదుకుంటున్న వైనం. వైయస్.జగన్ అధికారంలో ఉన్నప్పుడు రెండేళ్లు కోవిడ్ వల్ల తీవ్ర ఇబ్బందిపడిన పరిస్థితులు చూశాం. ప్రపంచంలో ఎప్పుడూ చూడని పరిస్థితులు చూశాం. అయినా కూడా పేదలకిస్తానన్న పథకాలు ఆగలేదు, వైద్యపరంగా అందించాల్సిన సేవలూ ఆగలేదు. ఇన్ని చేస్తూ కూడా డిబీటీ ద్వారా అందిస్తున్న ఏ పథకమూ ఆగలేదు. అందులో భాగంగా రాష్ట్ర ఆర్ధిక పరిస్థితికి మద్ధతుగా అప్పు చేస్తే.. ఆ రోజు రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తారా అని మాట్లాడారు.

కూటమి నేతల అడ్డగోలు ప్రచారం...
ఇవాళ చంద్రబాబు 18 నెలల కాలంలో చేస్తున్న అప్పులతో ఏం చెప్పాలి? మీ గోబెల్స్ ప్రచారానికి ఏ పేరు పెట్టాలి. ఆ రోజు మీరు మాట్లాడిన మాటలు చూస్తే.. ఏప్రిల్ 5,2022న రాష్ట్రం శ్రీలంక అవుతుందంటూ చంద్రబాబు గారు స్టేట్ మెంట్. అదే ఏడాది ఏప్రిల్ 13న రాష్ట్రాన్ని శ్రీలంకగా ప్రకటిస్తారేమో అని మరో స్టేట్ మెంట్. మేల్కొకపోతే మనకూ శ్రీలంక గతే? అంటూ ఈనాడులో కథనాలు. శ్రీలంక పరిస్థితికి రాష్ట్రం కూతవేటు దూరంలో ఉందంటూ 2022 మే 17న పవన్ కళ్యాణ్ ట్వీట్, శ్రీలంక కంటే రాష్ట్రం అప్పులు నాలుగు రెట్లు ఎక్కువ అంటూ ప్రస్తుతం ఆర్ధికమంత్రిగా ఉన్న పయ్యావుల కేశవ్ గతంలో ఇచ్చిన స్టేట్ మెంట్. అప్పులతో ఆంధ్రాపేరు మార్మోగిస్తున్నందుకు వైయస్.జగన్ ను అప్పురత్న అని పేరుపెట్టాలంటూ.. 2023లో పవన్ కళ్యాణ్ ట్వీట్. అక్టోబరు 25, 2023 నాడు రాష్ట్ర రుణం రూ.11 లక్షలు అంటూ అప్పటి బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి గారి రాగం. మరలా ఏప్రిల్ 2024లో రూ.12 లక్షల కోట్లు అప్పుఅంటూ మరో స్టేట్ మెంట్ ఇస్తూ.. చెప్పిన అబద్దాలు చెప్పకుండా పచ్చి అబద్దాలను ప్రజల మనస్సుల్లోకి ఎక్కించే ప్రయత్నం చేశారు. తాను సంపద సృష్టికర్తని చెప్పుకుంటున్న చంద్రబాబు సీనియారిటీ ఏమైందో తెలియడం లేదు? చేసిన అప్పు పథకాల పేరిట ప్రజల అకౌంట్లలో వేసిందీ లేదు. ఇంకా అమరావతి పేరిట తుప్పలు కొడుతున్నారు, నీళ్లు తోడుతూనే ఉన్నారు. మళ్లీ అమరావతి కోసం ప్రత్యేకమైన అప్పులు చేస్తున్నారు.

ఎక్సైజ్ బాండ్ల ద్వారా అప్పు రాజ్యాంగ విరుద్ధం కాదా?
చంద్రబాబు ప్రభుత్వం రూ.5490 కోట్లు ఎక్సైజ్ బాండ్ల రూపంలో బాంబే స్టాక్ ఎక్సేంజ్ ద్వారా సేకరిస్తున్నారు. అంటే భవిష్యత్తులో ఎక్సైజ్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి ఈ అప్పు తీసుకొస్తున్నారు. దీనికి వడ్డీ రేటు 9.25 శాతం అంటే 77 పైసలు. మనం లోన్ తీసుకుంటే 6-8 శాతం వడ్డీకి ఇస్తే.. చంద్రబాబుకున్న పరపతికి 9.25 శాతం వడ్డీకి తెస్తున్నారు. ఇదే తరహాలో గతంలో వైయస్.జగన్ ప్రభుత్వంలో ఏబీసీయల్ ద్వారా అప్పుకోసం ప్రయత్నాలు జరిగితే ... మహాపరాధం జరిగినట్లు, చాలా దుర్మార్గం చేస్తున్నట్లు కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు కోర్టులో కూడా కేసులు వేసారు.ఇవాళ అదే చంద్రబాబు ప్రభుత్వం ఎఫ్ ఆర్ ఎం బీ నిబంధనలకు విరుద్ధంగా అప్పు కోసం ఎలా ప్రయత్నం చేస్తోంది. ఆ రోజు వైయస్.జగన్ చేసింది తప్పైతే, చంద్రబాబు చేసింది ఒప్పెలా అవుతుంది? ఏ రకమైన న్యాయం ఇది? ఇలా అప్పు చేయడం రాజ్యాంగ ఉల్లంఘన అని రాశారు. ఇవాళ ఇది ఏ రాజ్యాంగంలో రాసి ఉంది. 2019-24 మధ్యలో కూడా వైయస్.జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇదే రాజ్యాంగం ఉందా? మారిందా? చంద్రబాబు పరిపానలో అదే రాజ్యాంగం నడుస్తుందా? కొత్త రాజ్యాంగం వచ్చిందా? మీకు పచ్చిఅబద్దాలు, ఆరోపణలు ప్రచారం చేసుకునే నైపుణ్యం ఉంది కాబట్టి... ఆ నాటి ప్రభుత్వం మీద అబద్దాలు వల్లెవేసి, ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు.

చంద్రబాబు పాలనలో సౌత్ సూడాన్ లో రాష్ట్రం...
మా హయాంలో అప్పులు చేసినప్పుడు శ్రీలంక అన్న రాష్ట్రం ఇవాళ అంతకంటే ఎక్కువ అప్పులు చేస్తున్న మీ పాలనలో ఏ లంక అయింది? అందమైన పూలు, పళ్లతో ఉన్న కడియపులంకలా కనిపిస్తోందా? ఆంధ్రప్రదేశలో చంద్రబాబు చేస్తున్న అప్పులు చూసి... రాష్ట్రం పరిస్థితి సౌత్ సూడాన్ లా మారుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
వైయస్.జగన్ ప్రభుత్వంపై విషం చిమ్మడం తప్ప.. మరో కార్యక్రమం లేదు. చివరికి కాగ్ రిపోర్టునూ వక్రీకరించారు.భయట ఎన్ని వక్రీకరణలు చేసినా, ఎన్ని అబద్దాలు చెప్పినా చివరకు అసెంబ్లీ సాక్షిగా ఎన్ని కోట్లు అప్పు చేశారన్నది నిజం చెప్పాల్సి వచ్చింది. వైయస్.జగన్ ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులో 80 శాతం అప్పును కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల కాలంలోనే చేసింది. ఈ అప్పు ఏమైంది? ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కార్యక్రమాలు చేశారా? అమరావతి కట్టారా? మీరిచ్చిన సూపర్ సిక్స్ హామీల కోసం మహిళలకు, ఇతర వర్గాల వారికి అకౌంట్ లో వేశారా? మీ ఎల్లో పత్రికల్లో నూ ఇటీవల వార్తలు చూశాను. పోటెత్తుతున్న లోటు, ప్రమాదంలో రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి, వైయస్ఆర్‌సీపీ హాయంలో రెవెన్యూలోటు ప్రమాదకరంగా ఉంది, కూటమి ప్రభుత్వంలో అంతకంటే ప్రమాదకంగా మారిందని రాశారు. మీ హాయాంలో రెవెన్యూ లోటు మొదటి ఆరు నెలల్లో 140 శాతం ఎలా వచ్చింది? అంటే మీ అంచనాలు అబద్దాలు, మీ బడ్జెట్ కూడా అబద్దాలే కదా? మీరు ఆదాయం రూ.100 వస్తుందని చూపించారు, ఖర్చు రూ.25 అని చూపిస్తే అది కాస్తా తిరగబడింది... ఆదాయం రూ.100కు బదులు రూ.34 వచ్చింది. ఇవాళ మీరు టార్గెట్ లు పెట్టి, పర్మిట్ రూమ్ లు ఏర్పాటు చేసి, డోర్ డెలివరీ చేస్తూ.. ఇంటింటికీ లిక్కర్ అమ్మిస్తున్నారు. ఆ రోజు ప్రజలు మీరు చెప్పింది నిజమేనేమో అనుకున్నారు. మీరు సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని అనుకున్నారు. కానీ వాస్తవంలో జరుగుతున్నదేంటి? మీరు అప్పు చేస్తేనేమో అది సంపద అవుతుందా? వైయస్.జగన్ చేస్తే అది అప్పు రాష్ట్రాన్ని నాశనం చేస్తుందా? ఇది ఏ రకంగా సాధ్యం? చంద్రబాబు చేసిన అప్పు తీర్చక్కరలేదా? రాష్ట్ర ప్రజలకు సంబంధం లేదా? కోవిడ్ వంటి కష్టకాలాన్ని కూడా వైయస్.జగన్ ప్రభుత్వం ఒంటి చేత్తో ఎదుర్కొంది. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు- గోబెల్స్ ప్రచారం..చంద్రబాబు లేకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని కేవలం ప్రచారం మీద ఆధారపడి గోబెల్స్ ని మించిపోయి ప్రచారం చేశారు. ఒక అబద్దాన్ని పదే పదే చూపిస్తూ దాన్నే నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు చేస్తున్న ఈ అప్పులకు ఏం సమాధానం చెప్తారు? పరిమితికి మించి అప్పులు చేసే అధికారం మీకు ఏ చట్టం నుంచి వచ్చింది. ఆ రోజు మేం పరిమితికి మించి అప్పు చేయకపోయినా మా మీద దుష్ప్రచారం చేశారు.
అమరావతి సెల్ఫ్ సస్టైన్డ్ సిటీ అని మొదటి నుంచి ప్రచారం చేస్తున్నారు. మరి ఇవాళ ప్రపంచ బ్యాంకు నుంచి, ఏడీబీ నుంచి అప్పులు ఎందుకు తెస్తున్నారు? బ్యాండులు ఎందుకు తాకట్టు పెడుతున్నారు? రూ.5490 కోట్లు కాకుండా అమరావతి కోసం మరో రూ.7-8 వేల కోట్లు అప్పుకు సిద్ధమవుతున్నవారు. ఇచ్చేవాడు ఉంటే చాలు చంద్రబాబు ఎవరిదగ్గరైనా అప్పు తీసుకుంటాడు.
జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. ఇంకా 18 శాఖలకు 13వ తేదీ వచ్చినా జీతాలివ్వలేదు. గట్టిగా నిలదీస్తారని రెండు, మూడు శాఖలకు మాత్రమే జీతాలు ఇచ్చారు. పైగా వచ్చే నెల కూడా జీతాలు ఆలస్యం అవుతాయని చెబుతున్నారు. అంటే క్రిస్టమస్, సంక్రాంతి పండగల రెండు నెలలకు జీతాలు ఆలస్యమే.

రోడ్లపై గోతులు పూడ్చమంటే గ్రోత్ కారిడార్లంటూ గొప్పలు...
ఇదికాకుండా విశాఖపట్నం నాలెడ్జ్ ఎకానమీ, ఏఐ హబ్ అని పత్రికల్లో పెద్ద పెద్ద యాడ్స్ తో ప్రచారం చేసుకుంటున్నారు. విశాఖ గ్లోబల్ ఎకనమిక్ రీజియన్, ఎకనమిక్ రీజియనల్ లో సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు, తొమ్మిది జిల్లాల కలెక్టర్లతో చంద్రబాబు సమావేశం, పోర్టులు, రోడ్లు, రైలు మార్గాల నిర్మాణం, విమానాశ్రయాల అభివృద్ధి,లాజిస్టిక్స్ అభివృద్ధి చేయడం ఎలా? టూరిజం అభివృద్ధి ఎలా? గ్రోత్ ఇంజన్లు, గ్రోత్ కారిడార్లు అంటూ పెద్ద ఎత్తున వార్తలు కనిపించాయి. విశాఖ ఎకనమిక్ రీజియన్ లో 2024 నాటికి 52 బిలియన్ డాలర్లు ఉన్న జీడీపీ 2032 నాటికి 125, 135 బిలియన్ డాలర్లకు వెళ్తుందని, 30 లక్షలు ఉద్యోగాలొస్తాయని చెబుతున్నారు. వీజీఆర్ మాస్టర్ ప్లాన్ అభివృద్ధి చేస్తే... 2047 నాటికి 750 నుంచి 800 మిలియన్ డాలర్లకు జీడీపీ పెరుగుతుందని చెబుతున్నారు. మేం ముందునుంచి ఇదే విషయం చెబుతున్నాం. విశాఖపట్నం మా ఆర్ధికరాజధాని, శాసనరాజధానిని అమరావతిలో ఉంచుకుని మిగిలినవి విశాఖ షిఫ్ట్ చేసి, అక్కడ అభివృద్ధి చేద్దామంటే పెద్ద ఎత్తున అల్లరి చేశారు. ఇవాళ అదే చంద్రబాబూ, ఆయన తనయుడు లోకేష్ విశాఖను ఏపీ ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు. మీరైతే విశాఖను పవర్ హౌస్ గా తీర్చిదిద్దుతారు, మా హయాంలో అయితే సునామీలు వంటి విపత్తులు వస్తాయి. విశాఖ గ్రోత్ రేటు చెప్పిన మీరే.. అమరావతి గ్రోత్ రేటు గురించి కూడా చెప్పండి? రోడ్డు మీదున్న గోతులు పూడ్చడ చేతకాని ఈ ప్రభుత్వం గ్రోత్ ఇంజన్ల గురించి మాత్రం మాట్లాడుతుంది. ఎక్కడ గోతులు అక్కడే ఉంటే.. గ్రోత్ కారిడార్ల గురించి మాట్లాడుతున్నారు. గ్రోత్ కారిడార్ల గురించి తర్వాత చూడవచ్చు.. ముందు గోతులతో కూడిన కారిడార్లను బాగుచేయండి. రోడ్ల మీదకు వెళ్లి చూస్తే అర్ధం అవుతుంది. ఒకవైపు భవిష్యత్తులో వచ్చిన ఆదాయాన్ని తాకట్టు పెడుతూనే.. మరోవైపు ఆకాశమార్గాలు, భూమార్గాలు, సొరంగమార్గాలు అంటూ కథనాలు వండి వార్చి ప్రచారం చేయడం మినహా మరో కార్యక్రమం లేదు. మా హాయంలో ఏబీబీసీఎల్ ద్వారా నిధుల సమీకరణకు ప్రయత్నంచేస్తే తప్పుపట్టిన మీకు ఇవాళ మీరు చేస్తున్న కార్యక్రమం తప్పనిపించలేదా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి మారినప్పుడల్లా రాజ్యాంగం మారుతుందా అని ప్రశ్నించారు. మీ పాలనలో రాష్ట్రంలో ఏ వర్గానికి చెందిన ప్రజలైనా సంతోషంగా, సుభిక్షంగా ఉన్నారేమో చెప్పాలని కురసాల కన్నబాబు డిమాండ్ చేశారు. మేం చెప్పేదొక్కటే మీరు సంపద సృష్టికర్త కాదు.. మరు రుణసృష్టికర్త అని, మీరు చెప్పే ప్రచారగాథలను నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఆయన స్పష్టం చేశారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
సోమవారం 15-12-2025

# విచ్చలవిడిగా అప్పులు చేస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్‌లక్ష్యం న్యూస్:** చంద్రబాబు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ (ఏపీబీసీఎల్) ద్వారా నాన్ కన్వర్టబుల్ బాండ్లు జారీ చేయడంపై మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఇలాంటి బాండ్లను జారీ చేసినప్పుడు రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్రం శ్రీలంకలా మారుతుందని విమర్శించిన వారు, ఇప్పుడు అదే పని ఎలా చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ బాండ్లకు రాష్ట్ర ప్రభుత్వం బేషరతు (అన్ కండిషనల్), మార్చడానికి వీలు లేని (ఇర్రివోకబుల్) గ్యారెంటీ ఇవ్వడం, అలాగే మద్యం అమ్మకాలపై వచ్చే స్పెషల్ మార్జిన్ ఆదాయాన్ని ఎస్క్రో అకౌంట్ ద్వారా నేరుగా అప్పు తీర్చడానికి మళ్లించాలని నిర్ణయించడంపై ఆయన మండిపడ్డారు. ఎస్క్రో అకౌంట్ పెద్ద ఫ్రాడ్ అని అసెంబ్లీలో గట్టిగా మాట్లాడిన చంద్రబాబు.. ఇప్పుడు అవే విధానాలు పాటిస్తున్నాడంటే తాను ఫ్రాడ్ చేశానని ఒప్పుకుంటున్నాడా? అని నిలదీశారు. లేదా నాడు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం చేసింది కరెక్టేనని ప్రజల ముందు ఒప్పుకోవాలని హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన బుగ్గన రాజేంద్రనాథ్ డిమాండ్ చేశారు.నెలకు రూ.9 వేల కోట్ల చొప్పున, 18 నెలల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏకంగా రూ.2.66 లక్షల కోట్లు అప్పులు చేసిందనీ, కానీ డిసెంబర్ 15 వచ్చినా, ఇంకా అనేక శాఖల్లో జీతాలు చెల్లించలేదని చెప్పారు. మరి తెస్తున్న అప్పంతా ఏమవుతోంది అన్న ఆయన, వాటికి లెక్కలు చూపాలని కోరారు.ప్రెస్‌మీట్‌లో బుగ్గన రాజేంద్రనాథ్ ఇంకా ఏం మాట్లాడారంటే..:నాడు తప్పు అన్నారు. ఇప్పుడు ఒప్పు అయిందా?: వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలకు అవసరమైన నిధుల సేకరణకు, నిబంధనల మేరకే బాండ్లు జారీ చేస్తే.. దారుణంగా విషం చిమ్మి, రాష్ట్రం మరో శ్రీలంక అయిపోతుందంటూ తీవ్ర దుష్ప్రచారం చేశారు. చివరకు కేంద్ర ప్రభుత్వానికి కూడా ఫిర్యాదు చేశారు. మరి ఇప్పుడు మీరు చేస్తోంది ఏమిటి? ఏపీబీసీఎల్ ద్వారా.. రూ.3 వేల కోట్ల నాన్ కన్వర్టబుల్ బాండ్లు. గ్రీన్‌షూ ఆప్షన్‌లో మరో రూ.2,750 కోట్లు.. రెండూ కలిపి మొత్తం రూ.5,750 కోట్లు 9.15 శాతం వడ్డీతో అప్పు చేస్తున్నారు. అంటే, భవిష్యత్తులో వచ్చే మద్యం ఆదాయాన్ని తాకట్టుపెట్టి, ఆ రుణం సేకరిస్తున్నారు. ఇక్కడ ఒక ముఖ్య విషయం ఏమిటంటే.. ఆ రుణానికి ప్రభుత్వం బేషరతుగా, మార్చడానికి వీలులేని విధంగా గ్యారెంటీ ఇచ్చింది. దాని వల్ల భవిష్యత్తులో ఏ పరిస్థితుల్లోనూ, ప్రభుత్వానికి ఏ విధమైన వెసులుబాటు ఉండదు. ఇంకా దారుణమైన అంశం ఏమిటంటే.. మద్యం సరఫరాలో ఏపీబీసీఎల్‌కు వచ్చే ఎక్సైజ్ డ్యూటీ, స్పెషల్ మార్జిన్ ఆదాయాన్ని కూడా ఎస్క్రో అకౌంట్ ద్వారా లింక్ చేస్తున్నారు. అంటే, మధ్యలో గ్యారెంటీగా ఉన్న ప్రభుత్వంతో సంబంధం లేకుండా, ఆ అకౌంట్ నుంచి నేరుగా రుణం తిరిగి చెల్లింపు జరుగుతుంది. ఆ విధంగా కూటమి ప్రభుత్వం ఆ హక్కు రాసిచ్చింది.నాడు విషం చిమ్మారు. దుష్ప్రచారం చేశారు: గత ప్రభుత్వ హయాంలో రుణాలకు ప్రయత్నించినప్పుడు ఇదే ఎల్లో మీడియా నానా యాగీ చేసింది. 'మద్యంపై మళ్ళీ రుణానికి విఫల యత్నం'. 'ప్రభుత్వ ఆదాయాన్ని మళ్లించి ఇలా కార్పొరేషన్ల నుంచి రుణాలు సమీకరించడం రాజ్యాంగ విరుద్ధమని సాక్షాత్తు కేంద్రం పేర్కొంది'.. అంటూ కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సోమనాథన్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. అంతే కాదు.. 'ఏపీ కార్పొరేషన్లు రుణాలు ఇచ్చే క్రమంలో జాగ్రత్తగా వ్యవహరించాలని కేంద్ర ఆర్థిక శాఖ వివిధ బ్యాంకులను హెచ్చరించింది'.. అంటూ కథనాలు రాశారు.(అంటూ నాడు కథనాలు చూపారు).

నిజానికి కార్పొరేషన్ల ద్వారా రుణాలు కొత్త కాదు. అవి తీసుకునే రుణాలకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది. కార్పొరేషన్లకు మంజూరైన రుణం తొలుత వాటి పర్సనల్ డిపాజిట్ (పీడీ) ఖాతాలో జమ అవుతుంది. అక్కణ్నుంచి ఆ నిధులను ప్రభుత్వం తన అవసరాలకు వాడుకుంటుంది. అప్పుడు అదే జరిగింది. ఇప్పుడూ అదే జరుగుతోంది. కానీ, నాడు దాన్ని తప్పు పడుతూ, ఎల్లో మీడియాలో దుమ్మెత్తిపోశారు. సంపద సృష్టి అంటే అప్పు చేయడమా?:




అంటే ఆరోజు మేము కార్పొరేషన్ల ద్వారా రుణం సేకరిస్తే అది తప్పు. అదే ఇప్పుడు మీరు చేస్తే ఒప్పు. అంటే మీరు చేస్తే అది సంపద సృష్టి. మేము చేస్తే అప్పు.

అంతెందుకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఎస్క్రో అకౌంట్ గురించి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎప్పుడూ ఇంత పెద్ద ఫ్రాడ్ వినలేదని గత మా ప్రభుత్వంపై బురద జల్లాడు. ఏపీబీసీఎల్ ఫండ్ రైజింగ్, బారోయింగ్ తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని మాపై నిందలేసి, ఇప్పుడు వాళ్లు చేస్తున్నదీ అదే కదా. ఆయన ఏదైతే స్పెషల్ మార్జిన్ గురించి, తప్పు అని మాట్లాడారో.. ఇప్పుడు అదే చేశారు.

ఇన్ని విధాలుగా అంత అప్పు చేస్తున్న మీరు, ఆ నిధులను దేనికి వాడుతున్నారు?. కానీ ఎక్కడైనా సంక్షేమానికి అప్పులు చేసినట్టు చూపించగలరా? చేసిన అప్పును ఫలనా పథకానికి ఖర్చు చేసినట్టు మీ ప్రభుత్వం వద్ద ఆధారాలున్నాయా?.

కమీషన్ సంగతేమిటి?:

ఇంకా, మొన్ననే ఏపీఎండీసీ బాండ్ల మీద రూ.9 వేల కోట్ల అప్పు చేసి రూ.150 కోట్లు కమీషన్ ఇవ్వలేదా? అంటే మీ ప్రకారంగా ఆ కమీషన్లో కూడా మీకు కమిషన్ ఉన్నట్లేనా? ఇప్పుడు ఈ బాండ్లకు ఇంచుమించు రూ.200 కోట్లు ఏదో ఇస్తున్నారా లేదా? లేదు మేము కమీషన్ ఇవ్వలేదని చెప్పగలరా?.

గతంలో రూ.166 కోట్ల కమిషన్ ఇచ్చారని సీఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతుంటే పక్కనే ఉన్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ముసిముసి నవ్వులు నవ్వుతున్నారు. ఇప్పుడు మీరు రూ.150 కోట్లు కమీషన్ ఇచ్చారు కదా? మరి దాన్ని ప్రశ్నించరా?.

వీటన్నింటికీ మీ వద్ద సమాధానం ఉందా?:

పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌కి కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.900 కోట్లు వస్తే ఇంతవరకు ఎందుకు స్థానిక సంస్థలకు విడుదల చేయలేదు? పంచాయతీలకు ఎందుకు పోలేదు? వాటిని ఎందుకు వేరే వాడుకున్నారు? అది లేట్ అయినందువలన మళ్లా ఇంకొక రూ. 1000 కోట్లు రావాల్సింది ఆగిపోయింది. ఇది నిజమా కాదా?

%–% ఉచిత ఇసుక ఈ రాష్ట్రంలో ఎక్కడైనా దొరుకుతుందా? కూటమి నాయకులను కాదని వాళ్ళకు డబ్బులు ఇవ్వకుండా ఎక్కడైనా ఇసుక వ్యాపారం జరుగుతుందా?

%–% ఈ రాష్ట్రంలో కూటమి నాయకులక నెలకింత మామూలు లేంది మద్యం షాపుల దందా ఎక్కడైనా జరుగుతుందా?

%–% జాతీయ రహదారులను కి.మీ రూ.30 కోట్లతో నిర్మిస్తుంటే అమరావతి అని చెప్పి ఎనిమిది లేన్లు, 10 లేన్లు కి.మీకు రూ.60 కోట్ల నుంచి రూ.70 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. ఇక సీడ్ యాక్సెస్ రోడ్డుకైతే ఒక్కో కి.మీకు ఏకంగా రూ.180 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు.

%–% మేము అంత కష్టపడి మెడికల్ కాలేజీలు కడితే దాన్ని పీపీపీ మోడల్ లో ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారు.

%–% సూపర్ సిక్స్ పేరుతో ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు, ప్రతి మహిళలకు నెలకు రూ.1500 ఇవ్వాలి. ప్రతి రైతుకి ఏడాదికి 20 వేలు ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. గ్యారెంటీ సంతకం చేసిన పవన్ కళ్యాణ్ ప్రశ్నించాలి కదా. మీరు గ్యారెంటర్ కదా? మీరు సంతకం పెట్టినారు కదా? మూడు సిలిండర్లు ఎంతమందికి అందాయి?

%–% బాబోస్తే 50 ఏళ్లు నిండుతానే ప్రతి అక్క ఖాతాలో నెలకు రూ.4 వేలు ఇస్తామని చెప్పి చెప్పారా లేదా? దానికి మీరు గ్యారెంటర్ కదా? మీరు సంతకం పెట్టినారు కదా? ఇస్తారా?

మద్యం ఆదాయం ఎవరి జేబుల్లోకి పోతుంది?:

ఎక్సైజ్ డిపార్టుమెంట్ 2024%–%25 ఫస్ట్ ఆరు నెలల ఆదాయం రూ. 6,782 కోట్లు. 2025%–%26 ఫస్ట్ ఆరు నెలలు ఆదాయం చూసుకుంటే రూ. 6,992 కోట్లు వచ్చింది. అంటే మార్జినల్ 3% పెరిగింది. గోవా నుంచి ఎవరైనా ఆంధ్రప్రదేశ్‌కి వస్తే వాళ్ళే సిగ్గుపడతారు. కూల్ డ్రింకులు ఎలా దొరుకుతాయో గ్రామాల్లో ఇప్పుడు మందు అలా దొరుకుతుంది. అసలు బ్రెడ్, బన్ను కూడా దొరుకుతుందో లేదో గానీ మందు మాత్రం దొరుకుతుంది. అయినా 10 శాతం మినిమం పెరగాల్సిన మద్యం ఆదాయం ఎందుకు మూడు శాతమే పెరిగింది? ఆ డబ్బులు ఎక్కడికి పోతున్నట్లు? ఎవరి చేతికి పోతున్నట్లు డబ్బులు? అంటే అది డ్యూప్లికేట్ మందు వస్తుందా? దొంగ మందు వస్తుందా?

మాట మాట్లాడితే మద్యం కుంభకోణం అంటున్నారు కదా. అసలు సిండికేట్ కడితే స్కామా? ప్రభుత్వమే దుకాణాలు నడిపితే స్కామా? ఇప్పుడు మొత్తం ప్రైవేట్ దుకాణాలు. అప్పుడు ప్రభుత్వం అమ్మింది. మేము రూ.120 లకు మందు అమ్మినప్పుడు నాసిరకం అన్నారు. ఇప్పుడు రూ.99 లకు మందు ఇస్తున్నారు. రూ.120 లకు అమ్మేది నాసి రకం మందు అయితే, రూ. 99 లకు మంచి మందు దొరుకుతుందా? వీటికితోడు ఊరు పేరు తెలియని బ్రాండ్లన్నీ తెచ్చింది చంద్రబాబే.

రాష్ట్రంలో 20 డిస్టిలరీలుంటే ఆరు డిస్టిలరీలు 2014 కంటే ముందు ఉండేవి. మిగతా 14 డిస్టిలరీలు 2014%–%19 మధ్య టీడీపీ హయాంలో అనుమతులిచ్చినవే. మా హయాంలో ఒక్క డిస్టిలరీకి కూడా అనుమతి ఇవ్వలేదు.

నెలకు సగటున రూ.9 వేల కోట్ల అప్పు:

నాడు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఉండగా మరో శ్రీలంకగా రాష్ట్రం. మేలుకోకుంటే మనకు శ్రీలంక గతే. 'ఐదు రాష్ట్రాల అప్పు పరిస్థితి ఆందోళనకరం'. అందులో నాలుగో స్థానంలో ఆంధ్రప్రదేశ్. అని ఈనాడులో రాశారు. 'ది ప్రింట్ సంచలనాత్మక కథనం'. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రాసింది అంటూ దుష్ప్రచారం చేశారు.

మరి ఇప్పుడు చంద్రబాబు ఏపీని సింగపూర్ చేశారా? కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిన్నరలో అప్పుల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంది. కాగ్ రిపోర్టు ప్రకారం ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. ఈ ఏడాది తొలి ఆరునెలల్లో రెవెన్యూ రాబడి దారుణంగా పడిపోయింది.

నిజం చెప్పాలంటే 2014%–%19 మధ్య గత టీడీపీ ప్రభుత్వంలో అప్పు సగటు పెరుగుదల 22.6% గా ఉంటే, 2019%–%24 మధ్య వైయస్ఆర్‌సీపీ హయాంలో రెండేళ్లు కోవిడ్ సంక్షోభం ఉన్నప్పటికీ 13.5%. శాతానికి తగ్గించాం. కేంద్ర ప్రభుత్వంతో పోల్చుకుంటే కేంద్ర ప్రభుత్వ అప్పుల పెరుగుదల 2014%–%19 మధ్య సగటున 4.4% ఉంటే 2019%–%24 మధ్య 6.6% కి పెరిగింది. అదే సమయంలో మిగతా రాష్ట్రాలను చూస్తే కోవిడ్ వలన అన్ని రాష్ట్రాలు కలిసి 2014%–%19లో 1.9% పెరిగినాయి. కానీ 2019%–%24 లో 2.4% పెరిగినాయి. కానీ మన రాష్ట్రం చూస్తే టీడీపీ హయాంలో పెరిగిన దానికన్నా తక్కువే పెరిగింది.

ఏడాదిన్నరలో కూటమి ప్రభుత్వ అప్పులు:

ఏప్రిల్ 3, 2025 %–% రూ.5750 కోట్లు. మే 6, 2025 %–% రూ.6,822 కోట్లు. జూన్ 3, 2025 %–% రూ.7 వేల కోట్లు. జూన్ 10, 2025 %–% రూ.17 వేల కోట్లు. జూలై 15, 2025 %–% రూ.3600 కోట్లు. ఆగష్టు 5, 2025 %–% రూ.5 వేల కోట్లు. సెప్టెంబర్ 2, 2025 %–% రూ.5 వేల కోట్లు. సెప్టెంబర్ 30, 2025 %–% రూ.2 వేల కోట్లు. అక్టోబర్ 7, 2025 %–% రూ.1900 కోట్లు. నవంబర్ 4, 2025 %–% రూ.3 వేల కోట్లు. మొన్న డిసెంబర్ 2న %–% రూ.3 వేల కోట్లు. కార్పొరేషన్ల నుంచి చేసిన అప్పులు చూస్తే.. సివిల్ సప్లైస్ నుంచి %–% రూ.7 వేల కోట్లు, మార్క్ ఫెడ్ నుంచి రూ.18,700 కోట్లు, ఏపీఐఐసి %–% రూ.8500 కోట్లు, ఏపీఎండిసి %–% రూ.9 వేల కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ %–% రూ.6710 కోట్లు, విద్యుత్ సంస్థలన్నీ కలిసి %–% రూ.10,385 కోట్లు.. ఈ విధంగా మొత్తం కార్పొరేషన్ల మీద రూ.71,295 కోట్లు అప్పులు చేశారు. దీంట్లో ఏ కార్పొరేషన్ డబ్బు ఆ కార్పొరేషన్ కోసం వాడామని చెప్పగలుగుతారా?

ఇంకా మార్క్‌ఫెడ్ నుంచి తెచ్చిన రూ.18,700 కోట్లు ఏం చేశారు? రైతులకు ఒక్క రూపాయి గిట్టుబాటు ధర చెల్లించకుండా మార్క్‌ఫెడ్ ద్వారా రూ. 18,700 కోట్లు అప్పులు తెచ్చారు. ఇది కాక అమరావతికి మొత్తం రూ.40 వేల కోట్లు అప్పు. ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ కలిసి రూ.15 వేల కోట్లు, హడ్కో నుంచి రూ.11 వేల కోట్లు, కెఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు, ఎన్ఏబిఎఫ్ఐడి నుంచి రూ.7,500 కోట్లు, ఏపీఎఫ్ఎల్ నుంచి రూ.1500 కోట్లు తెచ్చారు. దీనికి ఎంత వాడారో లెక్కలు చెప్పగలరా?

చివరకు పోలవరంకు ఇచ్చిన అడ్వాన్స్ డబ్బులు రూ.1107 కోట్లు వాడుకున్నారు. ఏం ఏం చేస్తున్నారో దేనికీ లెక్కలు లేవు. ఇవన్నీ కాక ఏపీఎండిసి ద్వారా రూ.9 కోట్లు తెచ్చారు. చరిత్రలో కనీవినీ ఎరుగని అనే రీతిలో రూ.1.91 లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపదను తాకట్టు పెట్టారు. 400కుపైగా మైనింగ్ లీజులు తాకట్టు పెట్టినారు. భారతదేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు.

పలు శాఖల్లో ఇంకా జీతాలు ఇవ్వలేదు:

రికార్డు స్థాయిలో అప్పు చేస్తున్నారు. మరోవైపు ఒక్కటంటే ఒక్క అభివృద్ధి, సంక్షేమ పథకం లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కూడా లేదు. అయినా, డిసెంబరు రెండో వారం పూర్తైనా ఇప్పటికీ పలు శాఖల సిబ్బందికి జీతాలు చెల్లించలేదు.

పౌర సరఫరాలు, వైద్య%–%ఆరోగ్యం, ల్యాండ్ రికార్డ్స్%–%సర్వే, వ్యవసాయం, పరిశ్రమలు, సహకార, రవాణా, సమాచార%–%పౌర సంబంధాలు, ఖనిజాభివృద్ధి శాఖ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, అటవీ శాఖలతో పాటు, ఇంకా పలు విభాగాల్లో ఇప్పటికీ నవంబరు నెల జీతాలు ఇవ్వలేదని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వివరించారు

## మంచి మనసుతో ఆదుకున్న బైరపురం గ్రామస్తులు





**టెక్కలి డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్** బి గొనపపుట్టుగా గ్రామానికి చెందిన బడగల శివాజీ, కళావతి దంపతులు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న కొందరు మిత్రులు,భైరిపురం గ్రామ ప్రజలు ( స్నేహబంధంతో సాధ్యం కానిదేది లేదు అని నిరూపించిన పలువురు మిత్రులు)..మనిషి అన్నవాడు కష్టాలకు దూరంగా ఉండాలి అని అనుకుంటాడు.కానీ ....!

మంచి మనసు ఉన్నవాడు ఆ కష్టాల్లో ఉన్నవారికి తోడుగా ఉండాలనుకుంటాడు ...అలాంటి మంచి మనసుతో సహాయం చేసిన భైరిపురం గ్రామ ప్రజలకు ఎంతోమంది మిత్రులకు ధన్యవాదాలు...మరియు పెద్ద మనసుతో ముందుకు వచ్చి 50,000 సహాయం చేసిన పిరియా.రాజగోపాలం కి మా ప్రత్యేక ధన్యవాదాలు మొత్తం 1,03,000 ఫిక్స్ డిపాజిట్ 5,500 క్యాష్ 2,000 రూపాయలు నిత్యావసర వస్తువులు రూపంలో ఆదివారం ఆ కుటుంబానికి ఇవ్వటం జరిగింది....

మనం చేసిన ఈ సహాయం తో ఆ ఆడపిల్లకు మేలు కలగాలని మన అఖిలాండేశ్వరి అమ్మవారిని కోరుకుంటూ ...... మరింత మంది స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి వచ్చి ఆ కుటుంబాన్ని అదుకోవాల్సినదిగా కోరుకుంటున్నాం.

## అచ్చెన్నతో బైపల్లి భేటీ



**టెక్కలి డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చేంనాయుడు ని శ్రీకాకుళం జిల్లా బీజేపీ యువ నాయకుడు బైపల్లి.పరమేశ్వరరావు ఆధ్వర్యంలో బీజేపి నాయకులు కలిశారు కూటమి ప్రభుత్వం అభివృద్ధి విషయాలపై చర్చించి మంత్రి అచ్చంనాయుడు నీ 19 న శ్రీకాకుళంలో జరిగే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలకు ఆహ్వానించారు. అనంతరం పలు అంశాలపై చర్చించి మంత్రి నీ శాలువా సత్కారం చేసి పుష్పగుచ్చం సమర్పించారు. గౌరవంగా కింజరాపు అచ్చంనాయుడు గారు బైపల్లి పరమేశ్వరరావు నీ సాలువ సత్కారం చేసి సన్మానించారు. కూటమిగా అందరం కలిసికట్టుగా ముందుకు నడుద్దాం అని తెలియజేశారు. అలాగే ఇటివల నియమితులైన సంతబొమ్మాలి మండలం నూతన బిజెపి అధ్యక్షులు దేపల్లి కామయ్యనీ మంత్రి అచ్చెంనాయుడు, పరమేశ్వరరావు కలిపి శాలువా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేపల్లి నాగరాజు, పాలిన మహేష్, కొర్రాయి అప్పన్న, దేపల్లి తాతారావు, దేపల్లి పాపారావు, సూరాడ ఆదినారాయణ, బైపల్లి నరసింహులు, ఏరుపిల్లి ధర్మరాజు మరియు క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగాశ్రీ విరాట్ విశ్వకర్మ జీవిత సాఫల్య పురస్కారాల ప్రధానం



**గుంటూరు డిసెంబర్ 14 (లక్ష్యం న్యూస్)**
సమ సమాజ స్థాపన కోసం శ్రీ విరాట్ విశ్వకర్మ సాగించిన కృషి చిరస్మరణీయమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. ఆదివారం బ్రాడీపేట సిపిఎం కార్యాలయంలో విరాట్ విశ్వకర్మ జీవిత సాఫల్య పురస్కారాల ప్రధానం జరిగింది. ప్రజా ఆలోచన వేదిక గుంటూరు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 'సృజన్ కార్' పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా డొక్కా తో పాటు శ్రీ విరాట్ విశ్వకర్మ జీవిత సౌకర్య పురస్కార గ్రహీతలు కడియాల సుబ్బారావు, తిరువల్లూర్ పద్మ, సీత రామ ఆచారి, సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డొక్కా మాట్లాడారు. సమాజంలో అందరూ కుల మతాలకతీతంగా, రాగవిద్వేషాలకు ఆతీతంగా నడుచుకోవాలని నాడే, శ్రీ విరాట్ విశ్వకర్మ వీధివీధిన చాటారన్నారు. ఆయన బాటలో నేటి సమాజం పయనించాలన్నారు.భారత జాతి మొత్తం పూజించదగిన మహానుభావుడు విశ్వకర్మ అని అన్నారు. విశ్వకర్మ బోధనలను ఆచరించడంద్వారా సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని డొక్కా మాణిక్య వరప్రసాద్ వివరించారు.

# వంగవీటి మోహనరంగా విగ్రహ ఆవిష్కరణ



**మచిలీపట్నం డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**
మచిలీపట్నం వలంద పాలెం లో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన రంగా కుమార్తె ఆశాకిరణ్..అనంతరం ఆశాకిరణ్ నగరంలో ఉన్న ప్రముఖుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రంగా అభిమానులు, కుల సంఘ నాయకులు, మచిలీపట్నం డిప్యూటీ మేయర్ శీలం భారతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**
కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీ పెదకానూరు గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పీత ధనలక్ష్మి కి 5000/-ఆర్థిక సాయం చేసి తన దాతృత్వం చాటుకున్న కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ... ఈ కార్యక్రమంలో పీత రాము, బొమ్మిడి కొండ, గోపు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భవానీల బంధాలు...



**మంగళగిరి డిసెంబర్ 14 ( లక్ష్యం న్యూస్)**
మంగళగిరి రాజీవ్ గృహకల్ప రోడ్లోని శ్రీ కాళీమాత ఆలయం ఆవరణలో ఆదివారం మండలం పాటు కఠోర నియమనిష్టలతో దీక్షలు పూర్తి చేసుకున్న భవాని మాలధారణ భక్తుల బంధాల( ఇరుముడులు) కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా భవాని చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు జంజనం వెంకట సాంబశివరావు(జేఎస్ఆర్) హాజరై బంధాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. బూసిరాజు సాంబయ్య గురు భవాని మాలాధారణ భవానీలకు బంధాలు కట్టారు. సుమారు 200 మంది భవానీలు బంధాలు కట్టించుకున్నారు. భవానీ లతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. దీంతో జై భవాని, జై జై భవాని అంటూ భవానీల నినాదాలతో ఆలయం అమ్మవారి నామస్మరణతో మారుమోగింది. అనంతరం మాలాధారణ భవానీలు బంధాలతో విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ సన్నిధికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పీ వెంకటేష్ గురు భవాని, శివకాళి గురు భవాని, బూసిరాజు శివ గురు భవాని, శేఖర్ గురుభవాని, మున్నంగి నవీన్ గురు భవాని, అద్దేపల్లి శ్రీనాథ్ గురు భవాని, సంతోష్ కుమార్ గురు భవాని, బాల గురవయ్య గురుభవాని తదితరులు పాల్గొన్నారు.

# బైక్ పై వచ్చి.. దర్జాగా గొలుసును తెంపుకొని వెళ్లి!



**మంగళగిరి డిసెంబర్ 14 ( లక్ష్యం న్యూస్)**
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కొత్తపేటలోని అమ్మవారి గుడి వద్ద ఆదివారం ఉదయం ఓ వృద్ధురాలి మెడలో గుర్తు తెలియని దుండగుడు బంగారు గొలుసును తెంచుకుని పరారయ్యాడు. బాధితులు తెలిపిన సమాచారం మేరకు.. స్థానికంగా నివాసం ఉండే ఈశ్వరమ్మ అనే వృద్ధ మహిళ ప్రతిరోజు సమీపంలోని అమ్మవారి గుడి ఎదుట శుభ్రం చేసి ముగ్గు వేసి వస్తుంటుంది.. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 6.35 నిమిషాలకు అమ్మవారి గుడి వద్ద యధావిధి గా తన కార్యకలాపాలను ముగించుకుని తిరిగి వస్తుండగా, గుర్తు తెలియని దుండగుడు ద్విచక్ర వాహనంపై వచ్చి వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును తెంచుకుని పరారయ్యాడు. 96 గ్రాముల బరువు కలిగిన దీని విలువ సుమారు రూ.13 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా

# ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం విధానం సరిచేసుకోకుండా

## అధికారులపై విరుచుకుపడటమా? - కౌలు రైతు సంఘం

**మొవ్వ, డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**
కృష్ణాజిల్లాలో అక్టోబర్ 30 వ తారీఖున సంభవించిన మొంథా తుఫాన్ వలన దెబ్బతిన్న వరి ధాన్యంలో మానుగాయ రావటం వలన రైతులకు వరి పంట దిగుబడి తగ్గటం జరిగినది. మరోపక్క నూర్చిన ధాన్యం మానుగాయతో రంగు మారిందని ఆర్ ఎస్ కే, మిల్లర్లు బస్తా 1100 నుండి 1300 వరకు రైతుల నుండి కొనుగోలు చేయటం వలన రైతులు అటు తుఫాను ఇటు ధాన్యం వ్యాపారుల , మిల్లర్లు, ప్రభుత్వ విధానం వలన నష్టపోవడం జరిగినది. ప్రభుత్వం రంగు మారిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని నిబంధనలు సడలించినట్లయితే రైతులకు చాలా మేలు జరిగి ఉండేది. ప్రభుత్వం ఈ పని చేయకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులపై ఎంత ఒత్తిడి తెచ్చినా ఫలితం ఉండదు. మారవలసింది ప్రభుత్వ విధానం, ఆ విధానాన్ని అమలు చేసే ఏర్పాటు అధికారులు చేయవలసి ఉంటుంది. జిల్లాలో మొవ్వ మండలంలో గత 20 రోజుల నుంచి ధాన్యం నూర్చిన రైతులు కష్టాలు పడుతుంటే, పత్రికల్లో ప్రతిరోజు రైతులు బాధలు తెలియజేస్తుంటే ఇన్ని



రోజులు ఊరుకుని గౌరవనీయులైన మంత్రిగారు నిన్న తన సొంతూరు గ్రామం అయిన కారకంపాడు రైతులతో ధాన్యం అమ్మకాల్లో వస్తున్న మోసాలు తెలుసుకోవడం ఇప్పటికైనా మంచిదే. ఈ పని గత 20 రోజులు నాడు చేసి వుంటే రైతులకు చాలా మేలు జరిగేది. ఇప్పటికైనా గౌరవనీయ మంత్రి కొలుసు పార్థసారథిగారు రాష్ట్ర మంత్రివర్గంలో సహసర సంబంధిత మంత్రులతో సంప్రదించి, ధాన్యం సేకరణ సంబంధించి రంగు మారిన ధాన్యానికి నిబంధనలను సడలించేలా కృషి చేయగలిగితే రైతాంగం ఆయనకి రుణపడి ఉంటారు అని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు మనవి చేస్తున్నారు. గత నెల రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి రైతులు పడుతున్న కష్టాలపై అనేక దఫాలుగా విన్నవించిన ఇంతవరకు పట్టించుకోని ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ఏ మేరకు శ్రద్ధ ఉందో అర్థమవుతుంది. ఇప్పటికైనా రైతాంగ సమస్యలను దృష్టిలో పెట్టుకుని తడిసిన, రంగు మారిన ,మొలకెత్తిన ధాన్యానికి ప్రభుత్వం నిబంధనలు సడలించి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇప్పటికీ జిల్లాలో రహదారులపై ధాన్యపు రాశులు నిల్వ పేరుకుపోయి ఉన్నాయి. అనేక చోట్ల కౌలు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పూనుకుంటున్నారు. కావున ప్రభుత్వం రైతులకు కౌలు రైతులకు, లాభాలు చేకూర్చే విధంగా ధాన్యపు సేకరణలో నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలని ఎ పి కౌలు రైతు సంఘం విజ్ఞప్తి చేస్తుంది.

# మానవత్వాన్ని చాటుకున్న జనసేన నేత అనుమకొండ పూర్ణ చంద్రశేఖర్.

**చల్లపల్లి డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**
జనసేన పార్టీ సీనియర్ నేత, శ్రీ లలిత ఫ్లెక్స్ బ్యానర్స్ నిర్వాహకులు అనుమకొండ పూర్ణ చంద్రశేఖరరావు ( ప్రెస్ పూర్ణ ) మానవత్వాన్ని చాటుకున్నారు.చల్లపల్లిలో మచిలీపట్నం రోడ్డులో ఏటీఎం సెంటర్లో గల శ్రీ లలిత ఫ్లెక్స్ బ్యానర్స్ లో గత పది సంవత్సరాల పైనుంచి పాగోలు గ్రామానికి చెందిన కుంపటి వెంకటేశ్వరరావు పనిచేస్తున్నారు. ఆర్థికంగా పేదరికం అందులోనూ దివ్యాంగులు కావడంతో వెంకటేశ్వరరావు, ప్రతిరోజు తన గ్రామం నుంచి చల్లపల్లి రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.విషయం గ్రహించిన పూర్ణ చంద్రశేఖరరావు శనివారం సాయంత్రం కుంపటి వెంకటేశ్వరరావుకు హైదరాబాదుకు చెందిన తన మేనల్లుడు మెట్ల జగన్మోహనరావు చేతుల మీదగా ద్విచక్ర వాహనాన్ని అందజేశారు. తన వద్ద పనిచేస్తున్న వారి సమక్షంలో షాపు ఎదుట జగన్మోహనరావు వాహన తాళాన్ని వెంకటేశ్వరరావుకు అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ పూర్ణ సేవలను తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కైతేపల్లి దాస్ కొనియాడారు. కార్యక్రమంలో బండి శివకుమార్, తుమ్మా రోహిత్ కుమార్, కాసాని సుధీర్ బాబు, గూడపాటి నాగరాజు, కైతేపల్లి తిరుమల, కొల్లాల శ్యాము తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 17,18,19 తేదీల్లో కైవల్యాశ్రమంలో కుంభాభిషేకం

## మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు బంగారుబాబు స్వాగతం





**చల్లపల్లి డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**
ప్రముఖ ఆధ్యాత్మిక శైవ క్షేత్రంగా దినదినాభివృద్ధి చెందుతున్న చల్లపల్లి మండలం పాగోలులోని కైవల్యాశ్రమ చలాచల బోధోపదేశ మందిరంలో ఈ నెల 17, 18, 19 తేదీల్లో కుంభాభిషేకం నిర్వహించనున్నారు.శ్రీ స్వామి నిర్భయానంద శిష్య బృందంచే.. ప్రాతూరి విద్యాసాగర్ గురూజీ నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి కైవల్యాశ్రమ చలాచల బోధోపదేశ మందిరం ట్రస్ట్ ట్రస్టీ, ఎంపీటీసీ సభ్యులు మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు) విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి బంగారుబాబు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి - భానుమతి దంపతులను, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులను ఆహ్వానించారు. వీరితో పాటు ఏపీ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ



కార్పొరేషన్ చిలకలపూడి పాపారావును, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణను కలిసి ఆహ్వాన పత్రికలు అందచేశారు. కార్యక్రమంలో మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, యడ్ల శ్రీనివాసరావు, నర్రా చిన్ని పాల్గొన్నారు.


# వలివేరు ఘటనలో దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి : ధర్మారావు మాదిగ

**తెనాలి, డిసెంబరు 14: లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో**
చుండూరు మండల పరిధిలోని వలివేరు గ్రామంలో ఈనెల 12న సర్పంచ్ కుమారుడు (ఎస్.సి ) పై కొందరు రెడ్లు దాడి చేసిన ఘటనపై , ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినప్పటికీ,దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలేదని, వారి అరెస్టును కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ ఆధ్వర్యంలో తెనాలి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, ఆదివారం ఆందోళన నిర్వహించారు. ధర్మారావు మాదిగ మాట్లాడుతూ సర్పంచ్ కుమారుడు పందిపాటి రెడ్డి య్య ట్రాక్టర్ తోలుకునే క్రమంలో గోడకు ట్రాక్టర్ వెనుక భాగం తగిలి, కొద్దిగా పెచ్చు ఊడిందని, అప్పటికే మాదిగలంటే ద్వేషం పెంచుకుని ఉన్న రెడ్లు, రెడ్డియ్యను, కులం పేరుతో దూషించి కొట్టి గాయపరిచారని, అతను తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడని, అన్నారు. అంబేద్కర్ మహనీయుడు ఏర్పాటుచేసిన రిజర్వేషన్ల



ప్రక్రియలో గెలుపొందిన సర్పంచ్, మాదిగ కులస్తుడు అవడం వల్ల, గ్రామాన్ని పరిపాలించడం ఇష్టం లేక, 1991లో చుండూరులో జరిగిన, దాడిని ప్రస్తావిస్తూ, వలివేరులో ఉన్న మాదిగలకు కూడా ఇదే గతి పడుతుందని, హెచ్చరిస్తున్నారని, ఆరోపించారు. 48 గంటల్లో దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకపోతే, ప్రత్యక్ష కార్యాచరణ కు పూనుకుంటామని ఆయన, అన్నారు. కార్యక్రమంలో మోహన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోతినేని శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బత్తుల







**మంగళగిరి డిసెంబర్ 14 ( లక్ష్యం న్యూస్)**
టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని ఆయన నివాసంలో ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోతినేని శ్రీనివాసరావు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండి, ప్రజాసేవలో నిరంతరం నిబద్ధతతో పనిచేస్తున్న పోతినేని శ్రీనివాసరావు మరింత ముందుకు సాగుతూ, ఉన్నత పదవులు అధిరోహించాలని బత్తుల హరిదాసు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆనంద్ కృష్ణ, నరేష్, రత్నబాబు తదితరులు ఉన్నారు.

# యువతకు స్ఫూర్తిప్రదాత మండలి వెంకట కృష్ణారావు

**టీడీపీ సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్**

**బోస్ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణారావు శత జయంతి**





**అవనిగడ్డ: లక్ష్యం న్యూస్**

యువతకు స్ఫూర్తిప్రదాత మండలి వెంకట కృష్ణారావు అని టీడీపీ సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఆదివారం అవనిగడ్డ వంతెన సెంటరులో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కృష్ణారావు విగ్రహానికి పరుచూరి సుభాష్ చంద్రబోస్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భారతదేశ స్వాతంత్ర్యం కోసం త్రివర్ణ పతాకం పట్టి పోరాడిన మండలి వెంకట కృష్ణారావు యుక్త వయసులో భారతదేశ రెండవ లోక్ సభకు ఎంపీగా గెలుపు సాధించటం కృష్ణారావు రాజకీయ పరిణతికి ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎమ్మెల్యే అయిన ఘనత కూడా కృష్ణారావుకే స్వంతం అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో దివిసీమ అభివృద్ధి, పునర్నిర్మాణం, పునర్ వికాసం, తెలుగు భాషా అభివృద్ధికి విస్తృత కృషి చేసిన కృష్ణారావు బహుముఖ ప్రతిభ అనితర సాధ్యం అన్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, శ్రీ లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, శివాలయం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం బాబూరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, దేవస్థానం డైరెక్టర్లు మత్తి శివపార్వతి, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, మాజీ డైరెక్టర్ విశ్వనాథపల్లి పాప, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, సిద్ధినేని అశోక్ నాయుడు, కమ్మిలి సాయిభార్గవ్, దేగల రాఘవ, మండలి శివప్రసాద్, పిరాటి బలరాం, బాలు శ్రీనివాస్, సిద్ధాబత్తుల హరినాధబాబు, ముళ్లపూడి శ్రీను, ఆకుల సీతా మహాలక్ష్మి, బాలమ్మ, గరికపాటి హరిబాబు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, పుల్లగోరు రాజేంద్ర, మండలి రామ్మోహన రావు, భోగాది బాలకృష్ణ, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు, కంచర్ల ఆనంద్, తాడేపల్లి నుంచి యార్లగడ్డ వీరభద్రరావు, సూరపనేని ప్రసాద్, అరవపల్లి శేష పాపయ్య, ధోనేపూడి రామ కోటేశ్వరరావు, కొడాలి శ్రీనివాసరావు, పెదపూడి రాము, పెనుమాక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం జరగకుండా ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి ఎక్కడ లేని విధంగా 24 గంటల్లో పైకం చెల్లిస్తుంది

## రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి







**మచిలీపట్నం డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**

ఆదివారం మంత్రివర్యులు రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి జన్మదిన వేడుకలలో భాగంగా తొట్ల వల్లూరులో ప్రభుత్వ వైద్యులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను రైతు బిడ్డ అని, రైతుల కష్టాలు తెలుసని, రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతోనే తాను శనివారం కఠినంగా వ్యవహరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం డబ్బులు రైతులకు చెల్లించే ఏర్పాటు చేశామన్నారు. శనివారం జరిగిన సంఘటనను వివరిస్తూ మంత్రివర్యులు కొంతమంది రైతులు రైస్ మిల్లర్ల నుండి తడిసిన ధాన్యం సంబంధించి నష్టపోతున్నట్లు తన దృష్టికి తీసుకొని వచ్చారన్నారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడడం మాట్లాడటం జరిగిందన్నారు. తన సొంత ఊరు కారకంపాడు నుండి వస్తుంటే పక్క గ్రామం అయిన పెద్ద ముత్తేవి నుండి 3 లారీల ధాన్యం లోడ్ చేసుకుని వెళుతుంటే ఆ లారీలను ఆపి ఎక్కడి నుండి వస్తున్నాయి, ధాన్యం ఎంతకు కొనుగోలు చేశారు అని లారీ డ్రైవర్ను అందులోని వారిని అడిగితే తమకు తెలియదని తాము కేవలం రవాణాకు చెందిన వాళ్ళమని గుడివాడ రైల్వే షెడ్ లో వ్యాగిన్స్ లో లోడ్ చేసుకునేందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారన్నారు. ఎవరు కొన్నారు వారిని పిలిపించాలని పక్క గ్రామమే కదా అని వారిని అడిగితే ప్రక్క గ్రామం నుండి వారు వచ్చారన్నారు. నాతో మొదట 1550 అని ఆ తరువాత 1450 రూపాయలకు కొనుగోలు చేసినట్లు చెప్పారన్నారు. అంత తక్కువకు కొనుగోలు ఎలా చేశారని చేసే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించానన్నారు. వెంటనే గోనెసంచిలో నుండి ధాన్యాన్ని బయటకు తీసి తేమ శాతం పరీక్షించే యంత్ర పరికరాన్ని తెప్పించి పరిశీలించగా 22% తేమ ఉందన్నారు. అడిగితే ధాన్యం రంగు మారిందని చెప్పారు. అక్కడే ఒక బేరగాడు ఉంటే ధాన్యాన్ని అరచేతిలో వేసుకుని నూరితే లోపల బియ్యం ఎక్కడ రంగు మారలేదన్నారు. బియ్యం అంతా బాగానే ఉన్నా నూక రంగు మారితే మీకు వచ్చే నష్టమేంటని ప్రశ్నించామన్నారు. ఎవరు దీన్ని తక్కువ ధరకు కొనమని చెప్పారని అంటూ రైతు సేవా కేంద్రంలోని సాంకేతిక సిబ్బందిని పిలిపించామన్నారు. తేమ శాతం పరికరాన్ని అప్పటికప్పుడు తెప్పించామన్నారు. తేమశాతం పరిశీలిస్తే 22 శాతం ఉందని ధాన్యం బాగుందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమశాతం 17 కంటే ఎన్ని పాయింట్లు ఎక్కువ ఉంటే అన్ని కిలోల బియ్యం తగ్గించుకోవలసి ఉంటుందన్నారు. ఆ ప్రకారం 5 కిలోల బియ్యానికి కిలో 24 రూపాయల చొప్పున 120 రూపాయలు తగ్గించాల్సి ఉంటుందన్నారు. ఆ ప్రకారం 1450 రూపాయలు కొనుగోలు చేయడం ఏంటని మిల్లర్లతో మాట్లాడటం జరిగిందన్నారు. 1650 రూపాయలు చెల్లిస్తే గాని లారీలను వెళ్ళనివ్వమని గట్టిగా చెప్పడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సాక్షి దినపత్రిక విషయాన్ని పక్కదారి పట్టించడంతో తాను పరుషంగా మాట్లాడవలసి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం లాగా రైతులకు డబ్బులు ఎగ్గొట్టే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అనా పైసలతో సహా నిబంధనల ప్రకారం ప్రతి రైతు పండించిన పంటకు ధర చెల్లించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతులకు చెల్లిస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. దాదాపు 20 వేల కోట్ల రూపాయల విధులను ధాన్యం డబ్బులు చెల్లింపు కోసం ముందుగానే సిద్ధం చేసుకున్నామన్నారు. కొన్న ప్రతి బస్తాకు 24 గంటల్లో అవసరమైతే 4 నుంచి 5 గంటల్లో కూడా చెల్లింపు చేసిన దాఖలాలు ఉన్నాయన్నారు. ధాన్యం డబ్బులు రైతుకు చెల్లించాలనే చిత్తశుద్ధితో రా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తాను పేదరికం నుంచి వచ్చానని తనకు రైతుల బాధలు తెలుసన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం జరగకూడదన్నది ప్రధాన ఉద్దేశం అని ప్రతి రైతుకు మేలు జరగాలన్నదే తమ అభిమతం అన్నారు. రైతులకు మిల్లర్లు గాని, బ్రోకర్లు గాని ఎవరు అన్యాయం చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రభుత్వ అధికారులు పనితీరు, ప్రవర్తన పట్ల ప్రజల అభిప్రాయాలను పైనుండి ఎప్పటికప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి సేకరిస్తున్నారన్నారు. తాను గట్టిగా మాట్లాడి రైతుకు 1450 నుంచి 1650 రూపాయలకు ఇప్పించడం తప్పు కాదన్నారు. దీంతో మిల్లర్లు గాని, అధికారులు గానీ ఎవరు కూడా రైతుకు అన్యాయం చేయాలంటే వెనుకంజ వేస్తారన్నారు.

## పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు

**గుంటూరుడిసెంబర్ 14 (లక్ష్యం న్యూస్)**

పిపిపి విధానంలో నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. జివో నెం. 590తో పాటు గతంలో తీసుకొచ్చిన జివోలు 107, 108లను రద్దు చేయాలని కోరారు. పిపిపి విధానం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్య విద్య దూరమవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు, ఉద్యోగ భద్రత, రిజర్వేషన్ హక్కులు దెబ్బతింటాయని ఆయన హెచ్చరించారు. నూతన మెడికల్ కాలేజీలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డిసెంబర్ 18న రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటించి, ప్రజలు, విద్యార్థులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలనిజంగాల పిలుపునిచ్చారు.



## నేడే మెగా రక్తదాన శిబిరం నోవా బ్లడ్ బ్యాంక్ అమరావతి గెస్ట్ ఇన్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం.



**లక్ష్యం న్యూస్( నాయుడుపేట) డిసెంబర్-14**

తిరుపతి జిల్లానాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో ఈనెల 15 వ తేదీ సోమవారం మేమున్నాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోవా బ్లడ్ బ్యాంకు,అమరావతి గెస్ట్ ఇన్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు మేమున్నాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూరాకు గోపి,సివి రామన్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గాదిరెడ్డి గోపి తెలియజేశారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని సివి రామన్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటికి పోయే ప్రాణాలను గూటికి చేర్చే మహత్తర కార్యక్రమం రక్తదానం అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ఈ పుణ్య కార్యక్రమములో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివి రామన్ డిగ్రీ కళాశాల ఏవో వెంకటేశ్వర్లు, మేమున్నాం అని ఆయన అన్నారు. ఫౌండేషన్ సభ్యులు వై. అధ్విక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల గోడౌన్ పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల..!



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట) డిసెంబర్-14**

తిరుపతి జిల్లా నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో నిర్వహిస్తున్న పౌరసరఫరాల శాఖ గోడౌన్ ను ఆదివారం ఏఎంసీ చైర్మన్,జనసేన సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్వచ్ఛమైన బియ్యాన్ని ప్రజలకు అందజేయాలని తెలిపారు. అలాగే ప్రతి నెల ఒకటో తేదీ రేషన్ షాపులకి,బడి పిల్లలకు,అంగన్వాడి కేంద్రాలకు,గర్భిణీ స్త్రీలకు టైం టు టైం వాళ్లకు సరుకులు అందించాలన్నారు..రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులకు,పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులను సరఫరా చేస్తుందన్నారు. నాణ్యత లోపాలు లేకుండా వారికి సరుకులు చేరవేయాలని పౌరసరఫరాల శాఖ గోడౌన్ సిబ్బందికి సూచించారు. తూనికలు కొలతల్లో తేడాలు లేకుండా నాణ్యంగా సరుకులు సరఫరా చేసి,ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలా పనిచేయాలని ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ తెలియజేశారు.

## మనస్థాపం చెందిన మహిళలకు కౌన్సిలింగ్ అవసరం

### - తెనాలి డి.ఎస్.పి.జనార్ధన్ రావు



**తెనాలి డిసెంబరు 14, (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**

కుటుంబాలలో మనస్పర్థలు ఏర్పడి, మహిళలు పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, ఇందువల్ల 498 ఎ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, సాధ్యమైనంతవరకు వారి కుటుంబాలలో కలహాలు రాకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలని, తెనాలి డిఎస్పి బి.జనార్దన్ రావు అన్నారు. వార్షిక విధులలో భాగంగా ఆదివారం రూరల్ స్టేషన్ ను ఆయన సందర్శించి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ మహిళలకు పటిష్టమైన చట్టాలు ఉన్నాయని, వారిని ఇబ్బంది పెట్టినా, దాడులు చేసినా, పోలీసులు చూస్తూ ఊరుకోరని, తమ వద్ద వస్తే తప్పనిసరి పరిస్థితుల్లో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ నాయుబ్ రసూల్, ఎస్ ఐ. కె. ఆనంద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై ఆకస్మిక దాడులు

### ఎస్సై ఎన్ సి ప్రసాద్



**కొల్లిపర డిసెంబర్ 14 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని తూములూరు గ్రామంలో హరి కోటిరెడ్డి అనే అతని బర్రెల కోస్టమ్ లో ఈరోజు పేకాట ఆడుతున్నారు అని విషయం తెలుసుకున్న కొల్లిపర పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విశ్వసనీయ వర్గాల సమాచారంతో ఈ దాడులు నిర్వహించడం జరిగింది. తూములూరు గ్రామ శివారులలో పేకాట, బిళ్లాటలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న ఎస్సై ఎన్ సి ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడులలో పేకాట, బిళ్ళాటలు నిర్వహిస్తున్నటువంటి 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 40,000 రూపాయలు నగదు, 10 సెల్ ఫోన్లు, 5 బైకులు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. తదనంతరం ఎస్సై ఎన్ సి ప్రసాద్ మాట్లాడుతూ మండల పరిధి గ్రామాలలో పేకాట, కోడి పందాలు, జూదం, బిళ్ళఆటలు, గంజాయి లాంటి వగైరా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఊరుకునేది లేదని ఎస్సై ఎన్ సి ప్రసాద్ తెలిపారు.

# వీధి దీపాల నిర్వహణకు పటిష్ట వ్యవస్థ



**గుంటూరుడిసెంబర్ 14( లక్ష్యం న్యూస్)**

నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలన్నీవెలిగేలా విభాగాధిపతులు, సీనియర్ అధికారులతో పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ విధులు కేటాయించబడిన అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, నగరంలోని ప్రతి అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)ల పరిధి వారీగా వీధి దీపాల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు సంబంధి విభాగాధిపతులు, సీనియర్ అధికారులకు ప్రత్యేకంగా పర్యవేక్షణ బాధ్యతలు కేటాయించామని తెలిపారు. ఆయా అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో రాత్రి సమయంలో తప్పనిసరిగా పర్యటించి, వీధి దీపాల వాస్తవ స్థితిగతులను సమగ్రంగా పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో ఉన్న మొత్తం వీధి దీపాల సంఖ్య, సక్రమంగా పనిచేస్తున్న దీపాల సంఖ్య, పనిచేయని లేదా మరమ్మతులు అవసరమైన దీపాల వివరాలు, అలాగే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఏర్పాటు చేయాల్సిన వీధి దీపాల సంఖ్యను స్పష్టంగా గుర్తించి, సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వీధి దీపాల సక్రమ నిర్వహణ ప్రజా భద్రత, రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా, నేరాల నియంత్రణలోనూ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కనుక వీధి దీపాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతతో విధులు నిర్వహించాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులకు స్పష్టం చేశారు. పనిచేయని వీధి దీపాలను తక్షణమే మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట్ల కొత్త లైట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. వీధి దీపాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దేవస్థానాల బోర్డు మెంబర్లకు అభినందనలు







**అవనిగడ్డ డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**

అవనిగడ్డ పట్టణంలోని ప్రముఖ దేవస్థానాలు అయిన శ్రీలంకమ్మ అమ్మవారు, శ్రీ రాజరాజేశ్వరీ దేవాలయం లకు జనసేన కార్యకర్తలైన కోసూరు అవినాష్,జనసేన వీర మహిళ శివపార్వతి,వీరి ఇద్దరినీ నియోజకవర్గ శాసనసభ్యులు దేవస్థానం బోర్డు నెంబర్లుగా నియమించిన విషయం అందరికీ తెలిసిందే.వీరిద్దరూ జనసేన పార్టీకి మొదటి నుండి అంకితభావంతో పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.జనసేన పార్టీలో కష్టపడే వారిని గుర్తించి దేవస్థానలు నెంబర్లుగా నియమించటం చాలా సంతోషం.ఎందుకంటే పవన్ కళ్యాణ్ గారి భావాజాలంతో పార్టీలో పనిచేస్తున్న వీరిద్దరికీ అవకాశం రావడం చాలా అభినందించాల్సిన విషయం. జనసేన పార్టీలో కష్టపడే వారికి ఎప్పటికైనా మంచి స్థానం ఉంటుంది అనేది వీరిద్దరి నియమకం ఒక ఆదర్శం.ప్రతి జన సైనికుడు పార్టీ కోసం కష్టపడి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి ప్రజలకు అండగా ఉండాలని,అదే విధంగా దేవస్థానాలకు మెంబర్లుగా నియమించిన వీరు ఇరువురు దేవస్థాన అభివృద్ధికి మరియు భక్తుల మన్ననలు పొందాలి అనీ జనసేన పార్టీ తరఫున కోరుతున్నాము. ఈ అవకాశం ఇచ్చిన నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు మండలి బుద్ధ ప్రసాద్ గారికి మరియు యువ నాయకుడు మండలి రాజాబాబుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈరోజు జనసేన పార్టీ తరఫున వీరి ఇరువురినివాసాలకు వెళ్లి వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ టౌన్ అధ్యక్షులు మరియు దివి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు గారు, జనసేన పార్టీ ఎంపీటీసీ బొప్పన భాను గారు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి గారు జనసేన పార్టీ నాయకులు చెన్నగిరి సత్యనారాయణ గారు,పప్పుశెట్టి శ్రీనివాస్ గారు, జనసేన పార్టీ వీరామహిళా రాజ్యలక్ష్మి గారు,జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు తుంగల నరేష్ గారు,జనసేన పార్టీ టౌన్ కార్యదర్శి అన్నపరెడ్డి ఏసుబాబు గారు తదితరులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేయడ.

# కొల్లిపర పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ :




## ఎస్సై ఎన్ సి ప్రసాద్

**కొల్లిపర డిసెంబర్ 14 (లక్ష్యం న్యూస్)**

మండల కేంద్రంలో ఎస్ఐ ఎన్ సి ప్రసాద్ ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల పోలీస్ స్టేషన్ నందు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇవ్వబడుతుంది, మీరు ప్రతి విషయంలోనూ తగాదా, కొట్లాట, మద్యం సేవించడం, ఇతరులను దూషించటం, మీరు అసాంఘిక కార్యక్రమాలు పాల్పడిన యెడల మీ మీద తీవ్రమైన చర్యలు తీసుకొనుటకు వెనకాడము. ముఖ్యంగా సమాజంలో నేరవృత్తిని వదిలేసి మీరు మీ కుటుంబాలను చక్కగా చూసుకుంటూ మంచి స్థాయిలో ఎదగాలని, మీరు కూడా ఆరోగ్యంగా ఉండి మీ కుటుంబాలను కూడా బాగా చూసుకోవాలని, సమాజంలో కలిసిమెలిసి ఉండాలని సూచనలు చేశారు. 10 సంవత్సరాల వరకు మీ మీద ఎటువంటి కంప్లైంట్ లేకుండా చూసుకుంటే రౌడీ షీట్ తీసివేయడం జరుగుతున్నది, అది కూడా గుంటూరు జిల్లా ఎస్పీ నుండి డిఎస్పీ సూచనల మేరకు నేరవృత్తిని వదిలేసినందుకు మీద రౌడీ షీట్ తీసివేయడం జరుగుతున్నది అని సిఫార్సు వచ్చిన మేరకు రౌడీషీట్ ఎత్తివేయడం జరిగినది అని తెలియపరుస్తాం.

# కృష్ణాజిల్లా ఎస్పీ దంపతులను ఆశీర్వదించిన మంత్రి కొల్లు రవీంద్ర.





**మచిలీపట్నం డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం ఆదివారం కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సతీమణి శ్రీమంతం సందర్భంగా గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దంపతులు హాజరయ్యారు. ఎస్పీ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి అనిత హాజరయ్యారు. మంత్రి వెంట గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూడా ఉన్నారు.

# నగర సమస్యల పరిష్కారానికై పౌర నిఘా అవసరం

## - ఓరుగంటి నారాయణరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు


**గుంటూరు డిసెంబర్ 14 (లక్ష్యం న్యూస్)**

నగరం ఎదుర్కొంటున్న త్రాగునీటి, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికై పౌర సంస్థలతో కూడిన పౌర నిఘా అవసరమని ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం సందర్భంగాఆయన మాట్లాడారు. నగర అభివృద్ధిలో పౌర సంస్థల భాగస్వామ్యం పై సదస్సు జరిగింది. ఓరుగంటి నారాయణ రెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో రక్షిత మంచినీరు సరఫరాలో నెలకొని ఉన్న లోపాల కారణంగా ప్రజలు మృత్యువాత పడిన సందర్భాలు అనేకం ఉన్నాయని, ప్రకాశం బ్యారేజీ నుండి మంగళగిరి వరకు కొంతమేర ఉన్న ఓపెన్ ఛానల్ వలన నీరు వ్యర్థాలతో కలుషితమౌతుందని, కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి నెల శుభ్రపరచకపోవడం వలన గుంటూరు నగర ప్రజలు రక్షిత మంచినీటికి నోచులేక పోతున్నారన్నారు. దాదాపు 10 కి పైగా ఓవర్ హెడ్ ట్యాంకుల పైకప్పులు పడిపోవడం వలన పక్షుల, కోతుల వ్యర్థాలు, కళేబరాలతో నీరు కలుషితమౌతుందన్నారు. యుద్ధ ప్రాతిపదికన వీటికి ప్రత్యమ్నాయ మార్గాలను చూపాలన్నారు. గుంటూరు కార్పొరేషన్ సిబ్బంది యొక్క అవినీతి, అలసత్వం వలన నగర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రముఖ వైద్యులు డాఎం ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ 80 శాతానికి పైగా జబ్బులు కలుషిత నీరు, కలుషిత ఆహారం వలన సంభవిస్తున్నాయని, నగర ప్రజలకు రంగు ,వాసన లేని స్వచ్ఛమైన త్రాగునీటిని అందించవలసిన బాధ్యత కార్పొరేషన్ సిబ్బందిదేనని వివరించారు. ప్రజలపై పన్నుల భారాన్ని పెంచుతున్నప్పటికీ కనీస సదుపాయాలు కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనచైతన్య



వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ 2024 నివేదిక ప్రకారం అవినీతి విషయంలో ప్రపంచంలో 180 దేశాలలో భారతదేశం 96వ స్థానంలో ఉందని, అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పరిశీలనలో ఆంధ్రప్రదేశ్ లోని శాసనసభ్యుల్లో 138 మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని వివరించారు. అధికార, రాజకీయ అవినీతి ద్వారా ప్రజల కనీస అవసరాలు తీరడం లేదన్నారు. బలమైన పౌర సమాజాన్ని నిర్మించి పౌర సంస్థల ఐక్య కృషితో అవినీతికి వ్యతిరేకంగా పని చేయాలన్నారు. గుంటూరు నగరంలో దాదాపు 20 పౌర సంస్థలు వివిధ కోణాలలో కృషి చేస్తూ ప్రజాభ్యున్నతకి పాటుపడుతున్నారని తెలిపారు. కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్ మాట్లాడుతూ సమాజంలో నేడు ఏదైనా కరువైందంటే అది సామాజిక బాధ్యతేనని, సమాజం పరిపూర్ణంగా, పరిపక్వంగా ఉండాలంటే నైతిక, సామాజిక విలువలు పెంపొందించాలన్నారు. ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా పరుచూరి పరందామయ్య, అధ్యక్షులుగా ఓరుగంటి నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రేకపల్లి రామ్ కుమార్, బత్తుల సురేష్ బాబు, వాకా వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి రాఘవరావు, కార్యదర్శులుగా తమ్మా ధనుంజయ రెడ్డి, చావా శివాజీ, కొరటెపాటి పావని, కోశాధికారిగా నండూరి ఆనంద కృష్ణ లతోపాటు మరో 34 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, మానవత చైర్మన్ పావులూరి రమేష్, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, అపార్ట్మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్. ఎస్.భారవి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేత సిహెచ్ .పరమేశ్వర రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు, చైల్డ్ హార్ట్ ఫౌండేషన్ నేత టి. చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నేత సయ్యద్ ఆదం సాహెబ్, ఎన్.జి.ఓ కాలనీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుబ్బాయమ్మ, సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ నేత ఎన్. అరవింద్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి గోరంట్ల వెంకట్రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మిర్చి యార్డులో గడ్డం శ్రీరాములు అందించిన సేవలు ప్రశంసనీయం



**గుంటూరు డిసెంబర్ 14 (లక్ష్యం న్యూస్)**

గుంటూరు మిర్చి యార్డ్ సీనియర్ ఉద్యోగి గడ్డం శ్రీరాములు ఉద్యోగ విరమణ మహోత్సవం ఆదివారం అరండల్ పేట వైన్ డీలర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే గళ్ళ మాధవి తో పాటు పలువురు ప్రముఖులు ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు. అలాగే మిర్చి యార్డ్ ఉన్నతాధికారులు, పాలకవర్గ నేతలు హాజరయ్యారు శ్రీరాములు దంపతులను .ఘనంగాశ్రీరాములు దంపతులను సత్కరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడారు. శ్రీరాములు 1985లో ఉద్యోగంలో చేరినప్పటినుండి నుండి మిర్చి యార్డులో రైతాంగ సమస్యల పరిష్కారం లోనూ, సంక్షేమంలోనూ తన వంతు విధులను బాధ్యతగా నిర్వహించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు .భవిష్యత్తులో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడారు. తన'శేష జీవితం మిర్చి యార్డ్ పురోభివృద్ధికి,రైతాంగ సేవకు పాటుపడతానని ,సమాజ సేవకు తన వంతు పాత్ర పోషిస్తానఅనిశ్రీరాములు ప్రకటించారు.

## మచిలీపట్నం సర్కిల్ పేట లోని

# భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గ ప్రమాణస్వీకారం



**మచిలీపట్నం డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు బుల్లయ్య పాల్గొని ప్రసంగించారు ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు శ్రీ గొర్రెపాటి గోపీచంద్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచెనాని, జనసేన పార్టీ నగరఅధ్యక్షుడు గడ్డం రాజు, బిజెపి నాయకులు పంతం గజేంద్ర, PV ఫణి కుమార్లి కూటమి నాయకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు అనంతరం భ్రమరాంబ సమేత మల్లేశ్వర దేవస్థానం చైర్మన్ శ్రీ యక్కల చంద్రశేఖర్, నూతన ధర్మకర్తల మండలి సభ్యులను బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పుర ప్రముఖులు సన్మానించారు.

# రాష్ట్రంలో చంద్రబాబు జేబు సంస్థల్లా మారిన వ్యవస్థలు



**తాడేపల్లి:లక్ష్యం న్యూస్** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్న సీఎం చంద్రబాబు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేవరకు.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు స్పష్టం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో పేదలకు ఉచిత వైద్యం, వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో వైయస్.జగన్ ప్రారంభించిన మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేదలకు వైద్య విద్యను దూరం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. చంద్రబాబు నిర్ణయం వల్ల 2450 మెడికల్ సీట్లు పేదలు దూరమవుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యవస్థలను చంద్రబాబు తన జేబు సంస్థల్లా మార్చుకున్నారన్న ఆక్షేపించారు. మరోవైపు కేంద్ర స్థాయీ సంఘం పేరుతో పచ్చి అబద్ధాలు రాస్తున్న ఈనాడు... పీపీపీ విధానమే ముద్దు అంటూ బాబుకి కొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్.జగన్ ప్రారంచిన 17 మెడికల్ కాలేజీలను పూర్తి చేయడం ద్వారా.. ఆ ఘనత మీ ఖాతాలోనే వేసుకొవాలని చంద్రబాబుకు సూచించారు. అంతే తప్ప ప్రైవేటీకరణ పేరుతో పేదల నోట్లో మట్టికొట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటీకరణ కూటమి విధానమైతే.. అందుకు వైయస్ఆర్సీపీ పూర్తి విరుద్ధమన్న సుధాకర్ బాబు దీనిపై రాజీనామా చేసి ప్రజల రెఫరెండంకు సిద్ధమా అని ప్రశ్నించారు. వైయస్.జగన్ హాయాంలో కాలేజీల నిర్వహణ కోసం సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు ఏర్పాటు చేస్తే... మెడికల్ సీట్లు అమ్ముకుంటున్నారని గగ్గోలు పెట్టిన చంద్రబాబు, అధికారంలోకి వస్తే 100 రోజుల్లో సెల్ఫ్ ఫైనాన్స్ రద్దు చేస్తామని బీరాలు పలికి. ఇవాళ పూర్తిగా కాలేజీలనే ప్రైవేటు పరం చేయడం పై ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రాజకీయంగా కాక సామాజిక కోణంలో చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాదని పేద బిడ్డల చదువుల మీద ఉక్కుపాదం మోపాలని చూస్తే.. అప్పుడు కోటి కాస్తా పదికోట్ల సంతకాలవుతాయని తేల్చి చెప్పారు. పీపీపీకి వ్యతిరేకంగా ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమన్న సుధాకర్ బాబు, మా తలలు పగిలినా వైయస్.జగన్ నేతృత్వంలో పోరాటం ఖాయమని హెచ్చరించారు. 15వ తేదీన జిల్లాల నుంచి కోటి సంతకాలు వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయానికి రాగా... 18న జగన్ నాయకత్వంలో గవర్నర్ దగ్గరకు వెళ్తాయన్న ఆయన... ఈలోపు చంద్రబాబు తన మనసు మార్చుకోవాలని సూచించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... చంద్రబాబు జేబు సంస్థల్లా వ్యవస్థలు...ఈ రాష్ట్రంలో వ్యవస్థలను మేనేజ్ చేయబడుతున్నాయని.... చంద్రబాబునాయుడికి జేబు సంస్థలుగా మారిపోతున్నాయని, ఆయన మాఫియా డాన్ లా మారిపోయాడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది, అదే విషయాన్ని ప్రజలకు చెప్పాం. ఇవాళ అది మరోసారి సుస్పష్టం అయింది. మెడికల్ కాలేజీలను ప్రభుత్వం నిర్వహించాల్సిన అవసరం లేదని, ప్రైవేటు వ్యక్తులకు అప్పగించవచ్చని, వారి చేతుల్లో ఉంటేనే నాణ్యమైన వైద్యం అందుతుందని.. కేంద్ర ప్రభుత్వం భావించినట్లుగా, కేంద్ర ప్రభుత్వ స్థాయీసంఘం సిఫార్సు చేసినట్లుగా.. ఈనాడు దినపత్రికలో పతాక శీర్షికలో బ్యానర్ ఐటం రాశారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలందరూ పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ (పీపీపీ) వద్దు, ప్రభుత్వ విధానమే ముద్దు అనే నినాదాన్ని ఎత్తుకుంది. కానీ చంద్రబాబు అనుకూలమైన జేబు సంస్థ అయిన ఈనాడు మాత్రం పీపీపీ విధానమే ముద్దు అని రాసింది. చంద్రబాబుకి డబ్బు కొట్టడంలో ర్యాంకింగ్ ఇవ్వాల్సి వస్తే ఈనాడు మొదటి స్థానంలో ఉంటుంది. చంద్రబాబు ఏం చేసినా రైట్, ఆయన ఏం మాట్లాడినా అదే కరెక్ట్ అని రాస్తుంది. ఇంతమంది ప్రజలు వద్దు అంటే.. కాదు అదే ముద్దు అంటూ ఈనాడు రాయడాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోంది. మీరు ఇలాంటి తప్పుడు వార్తలు రాస్తూ... చంద్రబాబు జేబు సంస్థలా వ్యవహరిస్తున్నారు కాబట్టే... మీరు చంద్రబాబుకి బాకా ఊదుతున్నారు కాబట్టే మిమ్మల్ని ఎల్లో మీడియా అని వ్యవహరిస్తున్నాం. చంద్రబాబుకి, మీకు ఆర్థికపరమైన, వ్యాపారపరమైన లావాదేవీలున్నాయి. అందుకు నిదర్శనమే ఇవాళ మీరు రాసిన వార్తలు. మెడికల కాలేజీలపై చర్చకు సిద్ధమా?1923 నుంచి 2019 వరకు స్వతంత్ర భారతదేశంలో ఏపీలో 12 మెడికల్ కాలేజీలుంటే.. ఇవాళ అవి 29కు చేరాయి. ఒక్క వైయస్.జగన్ హయాంలోనే 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేస్తే.. మీరు బాకా ఊదే చంద్రబాబు నాయుడుకి ఒక్క రోజైనా ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న స్పృహ వచ్చిందా? వైయస్.జగన్ విధానాలకు, చంద్రబాబు నాయుడు విధానాలకు ఇద్దరి సిద్ధాంతాలు, సంస్కరణలపై ఒక రోజంతా చర్చ నిర్వహిద్దాం. మీకు నచ్చిన టెలివిజన్ చానెల్స్ అధినేతలంతా విజయవాడ తీసుకురండి. వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధులంతా వస్తాం. చంద్రబాబునాయుడు సిద్ధాంతమేంటో, ఆయన సిద్ధాంతం పునాదులేంటో చర్చిద్దాం. బలహీనమైన రాజకీయ పునాదులతో ఉన్న చంద్రబాబు... భయం, అభద్రతాభావంతో తనను కానీ పార్టీని ఓన్ చేసుకునే విధానంలో.. వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ వచ్చాడు. అందరికీ తాయిలాలు పంచుకుంటూ వచ్చాడు. తాను దోచుకున్న డబ్బులనే మీ అందరికీ పంచుకుంటూ వచ్చాడన్నదే ప్రధానమైన అంశం. ఈ అంశాన్ని నిరూపించడానికి.. మీరు కట్టిన రామోజీ ఫిల్మ్ సిటీ అయినా, రామోజీ రావు చనిపోతే రూ.5 కోట్ల ప్రజాధనాన్ని ఆయన సంస్మరణ సభ నిర్వహించడం కోసం ఖర్చు చేయడాన్ని ఆధారాలతో సహా ఈనాడు చంద్రబాబు జేబు సంస్థ అనడానికి నిదర్శనం. పీపీపీ- దెబ్బతిన్న మెడికల్ కాలేజీల నిర్మాణ స్ఫూర్తి...పీపీపీ విధానం వల్ల 17 మెడికల్ కాలేజీల నిర్మాణ స్ఫూర్తి దెబ్బతింటుంది. ప్రజారోగ్యం కొరకు వైయస్.జగన్ సామాజిక స్పృహతో రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ఈ 17 మెడికల్ కాలేజీలను స్థాపించి.. వందలాది ఎకరాలను ఈ కాలేజీల పరిధిలోకి తీసుకొచ్చాడు. ప్రపంచంలోనే అత్యున్నత వైద్యం అందించాలని ఆశించాడు. అందులో 7 కాలేజీల నిర్మాణం పూర్తైంది. 2023-24 విద్యాసంవత్సం నాటికి 5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయి. మిగిలిన కాలేజీలను పూర్త చేయడానికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవా? గత ప్రభుత్వంలోనే ఏ పైనానా పూర్తి కాకుండా నిల్చిపోతే... ఏ ప్రజాపరిపాలకుడైనా దాన్ని పూర్తి చేసి ఆ ఘనత తన ఖాతాలో వేసుకుంటాడని భావిస్తాం. ఈ 17 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి.. వీటిని నేనే కట్టానని చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటాడని భావించాం. కానీ చంద్రబాబు నికృష్టరాజకీయాలకు, నిరంకుశరాజకీయాలకు తెరలేపాడు.ఏ మాత్రం జాలి, దయ, దాక్షిణ్యం లేకుండా ప్రవర్తించాడు. ఈ 17 మెడికల్ కాలేజీలు ప్రారంభమైతే.. వందలాది ఉచిత మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి, ఉచితంగా వైద్య సేవలు లభిస్తాయి. ఉచిత వైద్య సేవలు ఆశించిన పేదలు, ఆ కాలేజీలదగ్గరకు వచ్చి వైద్యం ఆశించిన వారందరికీ సంపూర్ణ న్యాయం జరుగుతుంది. కారణం ఈ రాష్ట్రంలో ఉచిత విద్య, ఉచిత వైద్యం అందని ద్రాక్షగా మారింది. పీపీపీపై నిస్సిగ్గుగా అనుకూల ప్రచారం..ఇప్పటికే చంద్రబాబు ఆరోగ్యశ్రీని అటకెక్కించాడు. 108 నాశనం చేశాడు. 104 అయితే అస్సలు కనబడ్డం లేదు. ఆ రోజు 104 అడ్రస్ లేకుండా పోయింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, 108, 104 లాంటి చారిత్రాత్మక పథకాలు మచ్చుకైనా రాష్ట్రంలో కనిపించడం లేదు. ఈ దఫా చంద్రబాబు బరితెగించాడు. ఈ రాష్ట్రంలో 85 శాతం మంది ప్రజలకు ప్రభుత్వం ఏ పథకం ఇచ్చినా తీసుకుందామనుకుని ఆశపడ్డ వాళ్ల నోట్లో మట్టికొట్టాడు. పైగా వాళ్ల పత్రికతో బాకాలు ఊదించుకుంటూ.. పీపీపీ విధానమే బాగుంటుందని, ఇదే సరైన నిర్ణయమని నిస్సిగ్గుగా ప్రచారం చేయించుకుంటున్నాడు. పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడానికి వైయస్సార్సీపీ భద్ద విరుద్ధం. మీరు, ఈనాడుతో పాటు మీ అనుకూల పత్రికలు పీపీపీ విధానానికి సానుకూలం. తక్షణమే చంద్రబాబును రాజీనామా చేయమనండి. లోకేష్, పవన్ కళ్యాణ్ లను కూడా రాజీనామా చేయమనండి. మా 11 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తాం. ప్రజలను రిఫరెండెం కోరుదాం. ప్రజలకు ఏది అవసరమో వారి ముందుకే వెళ్దాం. స్థాయీ సంఘం పేరుతో అబద్దాలు...కేంద్ర ప్రభుత్వ స్థాయీసంఘం పీపీపీ విధానం సిఫార్సు చేసినట్లు అబద్దాలు చెబుతున్నారు. స్థాయి సంఘం పన్ను రాయితీలు ఇమ్మని, స్కాలర్ షిప్పులు ఇమ్మని చెప్పింది. సీట్లు పెంచాల్సిన ఆవశ్యకత గురించి ఆలోచించమని చెప్పిందే తప్ప... పీపీపీ విధానం బ్రహ్మాండంగా ఉంది, మీరు ప్రైవేటువ్యక్తులకు ధారాదత్తం చేయండని కేంద్ర ప్రభుత్వం చెప్పలేదు. ఆరోజు వైయస్.జగన్ 17 మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రారంభించినప్పుడు ఆయా కాలేజీల నిర్వహణకు వీలుగా కన్వీనర్ కోటాతో పాటు సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లను పెట్టాలని ఆలోచన చేస్తే.. వైయస్.జగన్ మెడికల్ సీట్లను అమ్ముకుంటున్నాడు, వైయస్.జగన్ ప్రభుత్వ విధానం తప్పు అని, ఈ పార్టీలు, పత్రికలే దుమ్మెత్తి పోశాయి. ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తూ.. వార్తలు రాశాయి. అక్కడితే ఆగకుండా మేం అధికారంలోకి వస్తే.. 100 రోజుల్లో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేసి, పూర్తిగా కన్వీనర్ కోటాలో భర్తీ చేస్తామని చెప్పిన ఈ పెద్దమనుషులు.. తీరా అధికారంలోకివచ్చిన తర్వాత అవన్నీ మర్చిపోయారు. పీపీపీ పేరుతో పూర్తిగా ప్రభుత్వ సంపదను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పంపించే పనిలో పడ్డారు. పైగా ఆ పీపీపీ విధానంలో కూడా ఉచితాలు ఉంటాయని... పచ్చి అబద్ధాలు చెబుతూ ఇంకా ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఓపీ సేవలు ఉచితమని చెబుతున్నారు. ఓపీలో ఏం సేవలు అందుతాయి. వీళ్లు చెబుతున్న ఉచితం.. జ్వరం, పన్నో, కన్నూ, కడుపో నొప్పి వస్తే.. ఓపీ ఫ్రీ. అలా కాకుండా కాళ్లూ చేతులు విరిగితేనో, ఇంకేవైనా జబ్బులు వస్తేనో ప్రైవేటు ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు. ఆ ఫీజులు పేదలు కట్టుకోలేదు. చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్, లోకేష్ లకు ఆ విషయం అర్థం కాదు. మేం భారీ ఫీజులు కట్టి ఆ వైద్యాన్ని పొందలేరని.. ప్రభుత్వం వైపు చూసే ఆనాధలకోసమే ఈ కళాశాలలు వస్తే...దాన్ని కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కింది. పైగా ప్రైవేటీకరణ చేసిన ఆసుపత్రుల్లో 50 శాతం బెడ్స్ పేదలకు ఉచితంగా ఇస్తామని చెబుతున్నారు. ఇది నమ్మవచ్చా? ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళిన తర్వాత వాటిపై ప్రభుత్వ ఆజమాయిషీ ఉంటుందా? ఇవాళ కడుతున్న మెడికల్ కాలేజీలో 100 పడకలు ఉంటే.. రిజర్వేషన్ ప్రకారం 70 పేదలకు, మిగిలినవి ఇతరులకుపెట్టగలిగే అవకాశం ఉంటుందా? మరి అలాంటప్పుడు ఈ రకమైన అబద్ధాలు ఎలా చెబుతారు?కాలేజీలు ప్రైవేటీకరణ - జీతాలు ప్రభుత్వ ఖజానా... ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడమే ఒక పెద్ద స్కామ్ అయితే.. వారికి ప్రభుత్వం మరొక పెద్ద బొనాంజా ప్రకటిస్తుంది. ప్రైవేటు వ్యక్తుల చేతులకు ఆసుపత్రులు ఇచ్చి... అక్కడ సిబ్బందికి ప్రభుత్వమే జీతాలు చెల్లించే విధంగా ఒప్పందాలు ఎలా జరుగుతున్నాయి? ఈ రాష్ట్రంలో ప్రజలు ఉన్నారు, మీ అరాచాకాలను గమనిస్తున్నారన్న స్పృహ కూడా ఈ ప్రభుత్వానికి లేకుండా పోయింది.ఎక్కడైనా ఈ సహేతుకమైన చర్చలో.. రూ.140 కోట్లు ప్రవైటు వ్యక్తుల చేతులకి ఇచ్చిన తర్వాత కూడా ప్రభుత్వం ఖర్చు పెట్టాలని చూడ్డం ఎంతవరకు సహేతుకం? పైగా ఆరోగ్యశాఖ మంత్రి సత్యప్రసాద్ అవును నిజమే ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందని చెబుతున్నాడు. ఈయనా మంత్రి? అసలు అవగాహన ఉండే మాట్లాడుతున్నాడా? కేంద్ర ప్రభుత్వం ఆయా మెడికల్ కాలేజీల్లో సీట్ల కేటాయింపు అంటోంది. పీజీ మెడికల్ సీట్లకు ఒక్కోదానికి రూ.29 లక్షలు వసూలు చేసే విధంగా చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ స్కెచ్ వేశారు. ఆ రోజు వైయస్.జగన్ ప్రభుత్వంలో ఆయా కాలేజీల నిర్వహణకు.. స్వతంత్రంగా భరించే విధంగా... కన్వీనర్ కోటా కాకుండా కొన్ని సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో భర్తీ చేయాలని నిర్ణయించారు. దాన్ని విమర్శించి.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రద్దు చేస్తామని చెప్పారు. తీరా ఇవాళ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉచిత సీటు వస్తే రూ.30వేలు ఫీజు, సెల్ఫ్ ఫైనాన్స్ అయితే రూ.9లక్షలు, ఎన్నారై కోటా అయితే రూ.29 లక్షలు రేటు ఫిక్స్ చేశారు. ఆ రోజు మీరు చెప్పినట్లు కన్వీనర్ కోటాలోనే పూర్తిగా సీట్లు ఉంచినట్లైతే... ఇవాళ మీరు చెప్పినట్లు రూ.9, రూ.29 లక్షలు ఫీజులు ఎందుకు వసూలు చేస్తున్నారు?5 కొత్త మెడికల్ కాలేజీల్లో 2025-26 విద్యాసంవత్సరంలో నాలుగు పీజీ కోర్సులలో 60 సీట్లను జాతీయ వైద్య కమిషన్ మంజూరు చేసింది. ఈ 60 సీట్లను మంజూరు చేసిన సమాచారం రాష్ట్ర ప్రభుత్వానికి, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ కు ఉందా? తొలివిడత 4 కాలేజీల్లో 50 శాతమే కన్వీనర్ కోటా, పీపీపీ పేరుతో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తూ.. వాటిలో 50 శాతం సీట్ల మాత్రమే ప్రభుత్వ కోటాలో ఉంచుతున్నారు. ఇంతకంటే ద్రోహం ఉంటుందా? ఈ ఒక్క చర్య ద్వారానే ప్రభుత్వ విధానం, చిత్తశుద్ధి తేటతెల్లమైంది. మెడికల్ కాలేజీల భూములు కౌరుచౌకగా అప్పగింత..మరోవైపు ఆయా ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు వైయస్.జగన్ ప్రభుత్వం 50 ఎకరాల స్థలం కేటాయిస్తే.. వందలదాలి కోట్ల ఖరీదు చేసే ఆ భూములను ప్రభుత్వం.. రూ.100 కే ప్రైవేటు వ్యక్తులకు దశలవారీగా ధారాధత్తం చేస్తోంది. 33 ఏళ్ల లీజు పేరుతో కేవలం రూ100 కే అప్పగిస్తోంది. ఇది ప్రజల ఆస్తిని ప్రైవేటు పరం చేయడమే. పీపీపీ విధానంలో ప్రైవేటు పరం చేస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై కన్నేసిన చంద్రబాబు ప్రభుత్వం.. ఒక్కా కాలేజీకి 257.50 ఎకరాల భూమిని కేటాయిస్తే అది ఇవాళ 191.71 ఎకరాలకే వచ్చింది. ఈ మధ్యలో భూమి సుమారు 50-60 ఎకరాలు మాయమైపోయింది. ఇది ఘోరమైన, బాధాకరమైన విషయం.ప్రైవైటు వ్యక్తుల చేతులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అప్పగించడం వల్ల... తొలి ఏడాది ఇప్పటికే 700 సీట్లు కోల్పోయాం. రెండో సంవత్సరంలో 1750 కలిపి మొత్తం 2450 సీట్లను కోల్పోయాం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి చేతులు జోడించి వినమ్రంగా వేడుకుంటున్నాను. దయచేసి ప్రైవేటు జపం ఆపేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రైవేటీకరణ వల్ల 2450 సీట్లలో మన ఆంధ్రరాష్ట్రంలో పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించే అవకాశం కోల్పోయారు. మనస్సుతో చూడండి. ఆ గొప్ప మాకు వద్దు. ఆ 17 కళాశాలల క్రెడిట్ మీరే తీసుకుని, మీరే ప్రారంభించండి. రూ.1000 కోట్లు కేటాయించి మన బిడ్డల భవిష్యత్తు కోసం ఆ మెడికల్ కాలేజీల నిర్మాణం చేయండి. 2450 సీట్లు కోల్పోయిన వారందరూ ఈ రాష్ట్రంలో అన్ని కులాలకు చెందిన పేదలే ఉంటారు. దయచేసి ప్రైవేటీకరణను ఆపి, ఆ కాలేజీలను ప్రభుత్వ రంగంలో ఉంచండి. ప్రైవేటీకరణ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా, సామాజిక కోణంలో చూడాల్సిన ఆవశ్యకత ఉంది.

కోటి సంతకాలు పది కోట్లవడం ఖాయం...రాజధానిప్రాంతంలో పేదలకు ఇళ్ళపట్టాలివ్వాలని వైయస్.జగన్ భావిస్తే... . అక్కడ ఎస్సీ, ఎస్టీ, బీసీలు వస్తే రాజధాని ప్రాంతంలో డెమొగ్రాఫికల్ ఇంబేలన్స్ వస్తుందన్న మహా ఘనుడివి, అదే విషయాన్ని కోర్టుకు చెప్పిన ఘనుడివి నువ్వు చంద్రబాబూ. అలాంటి నువ్వు మా బిడ్డల చదువులు మీద ఉక్కుపాదం మోపుతుంటే.. ఈ కోటి సంతకాలు పదికోట్లవుతాయి. ఎలాంటి త్యాగాల చేసైనా.. ఈ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వ రంగంలో ఉంచేందుకు పోరాటం చేస్తాం. వైయస్.జగన్ నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదం తొక్కడం ఖాయం. 15వ తేదీనాటికి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల కోటి సంతకాలు వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయానికి వస్తాయి. 18వ తేదీన ఈ సంతకాలన్నీ గౌరవ గవర్నర్ గారెకి చేరుతాయి. ఈ లోగా నీ నిర్ణయం మార్చుకో చంద్రబాబూ?. కేసులు పెట్టి, తలలు పగలగొట్టి మమ్మల్ని భయపట్టాలని చూసే మీ ప్రయత్నాలు మమ్మల్ని ఆపలేవు. ప్రజాసమస్యల పోరాటంలో వైయస్.జగన్ నాయకత్వంలో వైయస్ఆర్సీపీ శ్రేణులు అలుపెరగని పోరాటం చేయడం తథ్యమని తేల్చి చెప్పారు. కార్పొరేట్ శక్తులను పెంచిపోషించడమే మీ సిద్ధాంతం అయితే.. పేదవాడికి ఉచిత విద్య, వైద్యం అందించడం, ఇళ్ల పట్టా ఇవ్వడం, వారికి కడుపు నిండా అన్నం పెట్టడమే వైయస్.జగన్ సిద్ధాంతమని.. మీ సిద్ధాంతాలకు, మా సిద్ధాంతాలకూ జరుగుతున్న పోరాటంలో మేం ఏ పోరాటానికైనా, త్యాగాలకైనా సిద్ధమేనని సుధాకర్ బాబు హెచ్చరించారు

# జిల్లాలో 'విజిబుల్ పోలీసింగ్





**రాయచోటి, డిసెంబర్ 14, లక్ష్యం న్యూస్**

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని పోలీసులు పటిష్టంగా అమలు చేశారు.నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ..గంజాయి వంటి అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు వాహనాలను తనిఖీ చేశారు.హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్పై రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై జరిమానాలు విధించడం జరిగింది.తెలియని లింకులు క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. మహిళలకు రక్షణ కల్పించే చట్టాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రజలకు భద్రతకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

# శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి

## శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకం



**తిరుమల, 2025 డిసెంబర్ 14,లక్ష్యం న్యూస్**

తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా వెలసివున్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ.శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపులతో విశేషంగా అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డా. మధు సూదన్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# మొగిలిపెంట అటవీప్రాంతంలో ప్రవేశించిన ఇద్దరు అరెస్టు

## గొడ్డళ్లు, రంపాలు స్వాధీనం

**తిరుపతి క్రైమ్, డిసెంబర్ 14, లక్ష్యం న్యూస్**

అన్నమయ్య జిల్లా కోడూరు మండలం మొగిలి పెంట అడవుల్లో ప్రవేశించిన ఇద్దరు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఏఆర్ఎస్ఐ బాల చెన్నయ్య టీమ్ స్థానిక ఎఫ్బీఓ కె. విజయ కృష్ణ తో కలసి శనివారం తిరుమల చేరుకుని, అక్కడ నుంచి అన్నదమ్ముల బండ మీదుగా మొగిలి పెంట చేరుకున్నారు. అక్కడ తిమ్మయ్యగుంట వద్ద కొందరు వ్యక్తులు కనిపించారు. వారిని సమీపించే లోపు పోలీసులను చూసిన వారు పారి పోయే ప్రయత్నం చేశారు. వారిని వెంబడించి ఇద్దరిని పట్టుకోగా మిగిలిన వారు చీకట్లో కలిసిపోయారు. వారి వద్ద రంపాలు, గొడ్డళ్లు ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. పట్టు బడ్డ వారిని తమిళనాడు జమునామత్తూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా ఎస్ ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
సోమవారం 15-12-2025

## శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో,వృద్ధులకు నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ - అధినేత మోమిన్ సలీం భాష




**కదిరి ,డిక్షనబార్ ,14, లక్ష్యం న్యూస్**
కదిరి పట్టణములోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో సంస్థ అధినేత, మోమిన్ సలీం భాష డిసెంబర్ 14, 2025 ఆదివారం నాడు అనాథ వృద్ధులకు యాచకులకు నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలికాలంలో డిసెంబర్ నెలలో ప్రధాన కూలీలు ఉంటున్న అనాథ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తామని ఆయన అన్నారు ఆయన స్వయంగా తన సిబ్బందితో వెళ్లి , యాచకులు వృద్ధులు అనాథలు ఉన్న చోటికి వెళ్లి, వృద్ధులకు అందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ 35 వా వార్డ్ ప్రెసిడెంట్ గా ఏ సీ పీ, చౌదరి



**కదిరి ,డిసెంబర్ ,14 లక్ష్యం న్యూస్**
అమరావతి మంగళగిరి, టిడిపి కేంద్ర.కార్యాలయం నుంచి. కదిరి మున్సిపాలిటీ ముప్పై ఐదవ వార్డ్ ప్రెసిడెంట్ గా కదిరి మున్సిపాలిటీకి చెందిన ఏ సి పి చౌదరి నియమిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కదిరి మున్సిపాలిటీ 35 వ వార్డు ప్రెసిడెంట్ ,గా,నియమించినందుకు , నాకు ఈ పదవి లభించడానికి కదిరి నియోజకవర్గ, శాసనసభ్యులు గౌరవనీయులైన శ్రీ కందికుంట వెంకటప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

# కుక్కల దాడులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి

### వ్యవసాయ కార్మిక సంఘం-జిల్లా కార్యదర్శి బి, కదిరప్ప

**కదిరి ,డిసెంబర్ ,14 లక్ష్యం న్యూస్**
కదిరి పట్టణంలో పెరిగిపోతున్న కుక్కల కాట్లుకి చిన్నారుల ప్రాణాలతో చెలగాటం మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యంపై, బి, కదిరప్ప జిల్లా కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా మండిపడ్డారు. కదిరి మున్సిపాలిటీ పరిధిలోని, 34 వార్డులో రోజురోజుకీ కుక్కల కాట్లు పెరిగిపోతూ, ముఖ్యంగా, ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కుక్క కాట్ల ఘటనలు జరుగుతున్నా మున్సిపాలిటీ అధికారులు కనీస బాధ్యత కూడా తీసుకోవడం లేదు ప్రధానంగా కదిరి ప్రాంతంలో చుట్టుపక్కల పూర్వీధులు, ఆర్టీసీ డిపో రైల్వే స్టేషన్ లోపల మరియు, వైయస్సార్ నగర్ నిజామాలి కాలనీ సైదాపురం తదితర పరిసర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో వీధి కుక్కలు తిరుగుతుండటంతో ప్రజలు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. స్కూల్‌కు వెళ్లే చిన్నారులు, వీధుల్లో ఆడుకునే చిన్నారుల సైతం, కుక్క కాట్లకు గురవుతున్నా, ఇప్పటివరకు మున్సిపాలిటీ నుంచి ఏ స్పష్టమైన చర్యలు లేవు. కదిరి టౌన్ లో కుక్కల పట్టివేత బృందాలను రంగంలోకి దించాలి ఆర్టీసీ డిపో, వార్డు వీధుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి రేబీస్ వ్యాక్సినేషన్, శస్త్రచికిత్స కార్యక్రమాలు అమలు చేయాలి బాధిత చిన్నారులకు ఉచిత వైద్యం, పరిహారం ఇవ్వాలి ఇవన్నీ కాలపరిమితితో చేయకపోతే, మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ప్రజా ఉద్యమానికి సిద్ధం అవుతామని జిల్లా కార్యదర్శి హెచ్చరించారు.



## కుక్కల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుంటే సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం

### సిపిఐ పట్టణ కార్యదర్శి, ఎస్, కే, లియాఖత్ అలీ

**కదిరి, డిసెంబర్ ,14, లక్ష్యం న్యూస్**
సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కుక్కల దాడులపై మున్సిపల్ అధికారులకు డిసెంబర్ ప్రారంభంలోనేనెలలో వినతిపత్రం అందించిన అధికారుల స్పందించకపోవడంతో కుక్కల దాడులు కదిరి మున్సిపాలిటీలో ప్రతినిత్యం ఏదో ఒక వార్డులో జరుగుతూనే ఉన్నాయి. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ,ఎస్, కే, లియాకత్ అలీ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ నగర్ నిజాంవలి కాలనీ గాంధీ నగర్ అమీన్ నగర్ బస్టాండ్ ఆర్ఎస్ రోడ్ తోపాటు,తదితర వార్డులలో పట్టణంలోని ప్రజలు ద్విచక్ర వాహనంలో వెళ్లాలన్న కుక్కలు దాడిలో గాయాల పాలవుతున్నారు. అదేవిధంగా స్కూల్ కి వెళ్లే చిన్నారులు, వీధుల్లో ప్రధాన రహదారుల్లో, వృద్ధులు పాదాచార్యులు కూడా కుక్కల భయంతో వణికిపోతున్నారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో ఇవాళ పసివాళ్లపై కుక్కలు దాడులు నిర్వహిస్తున్నాయన్నారు. పురపాలక సంఘం వారు స్పందించి కుక్కలను మున్సిపాలిటీలోని వార్డులలో లేకుండా చేయాలని సిపిఐ పట్టణ సమితి డిమాండ్ చేసిందన్నారు. సంబంధించిన అధికారులు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో కుక్కలు లేకుండా చర్యలు చేపట్టకుంటే సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో దసలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.



### ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పై సోషల్ మీడియాలో

# అసభ్యకర పోస్టులు - కఠిన చర్యలు తీసుకోవాలి

**కదిరి ,డిసెంబర్ ,14 ,లక్ష్యం న్యూస్**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా, అసంబద్ధంగా పోస్టులు పెడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ – కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో, శ్రీ కిన్నెర నాగమహేశ్వర్ గారు, ఈటి లోకేశ్వర్ గారు కలిసి కదిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి అధికారికంగా ఫిర్యాదు (కంప్లైంట్) ఇవ్వడం జరిగింది. గాండ్లపెంట మండలం చామాలగొందికి చెందిన హరి నాయుడు D తదితరులు సోషల్ మీడియా వేదికగా ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై అసభ్యకర పోస్టులు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది.ఈ విషయంలో సంబంధిత వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి దుష్ప్రచారాలకు



అవకాశం లేకుండా కఠినంగా శిక్షించాలని జనసేన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కాయల చలపతి గారు, రాజేంద్రప్రసాద్ గారు, చెక్కా రమణ గారు, సాకే రవికుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి కుమారుడి వివాహా రిసెప్షన్ లో పాల్గొన్న, డా. బత్తల హరిప్రసాద్



**కదిరి, డిసెంబర్ ,14 లక్ష్యం న్యూస్**
చెన్నై నందు తిరువాన్మియూర్ శ్రీ రామచంద్ర కన్వెన్షన్ సెంటర్ లో కేంద్ర మాజీ మంత్రి A.K..Moorthy గారి కుమారుడు A.K.విజయ మహేష్ – నివేత గారి వివాహ రిసెప్షన్ లో .డా. బత్తల హరిప్రసాద్ గారు,వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (SEC) మెంబర్ గారు.పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గ్రేట్ విజన్ సొసైటీని వరించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవారత్న సమ్మాన్ 2025







**మదనపల్లె, డిసెంబర్ 14 లక్ష్యం న్యూస్**
శుక్రవారం అనగా 13 డిసెంబర్ 2025వ తేదీన చెన్నైలోని ఐ సి ఎస్ ఎ ట్రైనింగ్ సెంటర్, గవర్నమెంట్ మ్యూజియం రోడ్ లో జరిగిన " చాయ్ ఇంటర్నేషనల్ సంస్థ ఏడో వార్షికోత్సవం పురస్కరించుకుని ఐ ఆర్ డి ఆర్ పి సంస్థలి సంయుక్త సారధ్యంలో వివిధ రాష్ట్రాలకు చెందిన క్యాన్సర్ అవగాహన నిర్మూలన కార్యక్రమాలు మరియు మత్తు పదార్థాల నివారణ అవగాహన కార్యక్రమా లు చురుగ్గా చేపట్టినందుగాను ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు కు చెందిన గ్రేట్ విజన్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ జి వి ఎస్ బాబు చేపడుతున్న కార్యక్రమాలు గుర్తించి చాయ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ " సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవా రత్న సమ్మాన్ 2025 అవార్డును చాయ్ సంస్థ ఇంటర్నేషనల్ సెక్రటరీ డాక్టర్ శ్రీ ఇరుదు స్వామి, మరియు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ధరణి నరసింహ రెడ్ క్రాస్ నేషనల్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీపతి ల చే ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జి వి ఎస్ బాబు మాట్లాడుతూ గ్రేట్ విజన్ సొసైటీ ద్వారా గత 20 సంవత్సరాలుగా పిల్లలహక్కులు, బాల కార్మికులు,బడిబయటి పిల్లలు, నిరాధారణకు గురైన పిల్లలు అనాధ పిల్లలు మరియు దీర్ఘకా దీర్ఘకాలిక వ్యాధులకు గురైన పిల్లలతో పనిచేస్తూ ప్రస్తుతం గ్రేట్ విజన్ సొసైటీ జి వి ఎస్ విద్యా దీపం అనే కార్యక్రమం ద్వారా నిరుపేదపిల్లలకు ఈవినింగ్ స్టడీ సెంటర్స్ నడుపుతున్నది. అలాగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం "నమస్తే" నేషనల్ యాక్షన్ ఫర్ మెకానిజెడ్ శానిటేషన్ ఈకో సిస్టం అనగా మానవ రహిత యాంత్రికరణ పారిశుద్ధ్య జాతీయ చర్య ద్వారా అన్నమయ్య జిల్లాలో బి కొత్తకోట మరియు రాయచోటి మున్సిపాలిటీలలో పనిచేస్తున్నది. అంతేకాకుండా క్యాన్సర్ అవగాహన మరియు మత్తు పదార్థాలు సేవించడం ద్వారా వచ్చే రుగ్మతలు నష్టాలు గురించి అవగాహన కార్యక్రమం చేపడుతున్నది. ఈలిఅవార్డు ద్వారా మరింత సామాజిక బాధ్యత పెరిగిందని అవార్డు అందజేసిన చాయ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వైస్ లిప్రెసిడెంట్ మరియు రెడ్ క్రాస్ నేషనల్ చైర్మన్ లకు గ్రేట్ విజన్ సొసైటీ తరపున హృదయపూర్వక నమస్సులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్,కర్ణాటక కేరళ పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన సంస్థల ప్రతినిధులు హాజరైనారు.

## మదనపల్లెకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి భద్రతను పర్యవేక్షించిన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి.

### సీఎం కు స్వాగతం పలికిన ఎస్పీ..



**మదనపల్లె, డిసెంబర్ 14, లక్ష్యం న్యూస్**
భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆదివారం మదనపల్లెకు విచ్చేశారు.జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెలిప్యాడ్ వద్దకు వెళ్లి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వక స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్వయంగా పలు కీలక ప్రాంతాలను పరిశీలించి, పకడ్బందీ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేలా జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను చేపట్టారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO